**వరుసగా మూడోరోజు నష్టపోయిన మార్కెట్లు**

దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడోరోజు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ ప్రతికూలతలతో ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు చివరి వరకు అదే ఒరవడిని కొనసాగించాయి. ఈరోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 203 పాయింట్లు నష్టపోయి 75,935కి పడిపోయింది. నిఫ్టీ 19 పాయింట్లు కోల్పోయి 22,913 వద్ద స్థిరపడింది.


# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక


**టాస్ ఓడటంలోనూ టీమిండియా రికార్డు**

వన్డేల్లో వరుసగా అత్యధిక మ్యాచ్‌లలో(11) టాస్ ఓడిన జట్టుగా నెదర్లాండ్స్ పేరిట ఉన్న రికార్డును భారత్ సమం చేసింది. ఛాంపియన్స్ ట్రోఫీలో బంగ్లాదేశ్ తో మ్యాచ్ లో టాస్ ఓడటంతో ఈ రికార్డును నమోదు చేసింది. మార్చి 2011 నుంచి ఆగస్టు 2013 మధ్య నెదర్లాండ్స్ వరుసగా 11 మ్యాచ్ ల్లో టాస్ ఓడింది.

సూర్యాపేట | శుక్రవారం | 21-02-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 09 | పేజీలు: 4 | వెల: రూ.1/-



## తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కృషి

**కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్**

హైదరాబాద్,ఫిబ్రవరి20,(నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్రంలో అన్నిరంగాల అభివృద్ధికి కేంద్రప్రభుత్వం నిధులు ఇస్తోందని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. రైతులను అన్నివిధాలా కేంద్రం ఆదుకుంటుందని అన్నారు. ఆరు గ్యారెంటీలను తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీ స్కీంల్లో ఎన్ని అమలు చేస్తున్నారో దమ్ము ఉంటే చర్చకు సిద్ధమా అని బండి సంజయ్ కుమార్ సవాల్ విసిరారు. ఇవాళ(గురువారం) హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు, గ్రాంట్లపై తాము చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి సిద్ధమా అని ఛాలెంజ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీపై రేవంత్‌రెడ్డి తన స్థాయిని మరచి పోయి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ చిల్లర మాటలు ఇక ఆపు అని హెచ్చరించారు. రేవంత్ మాటాలను ప్రజలు మెచ్చడం లేదని అన్నారు. రేవంత్ తన వైఖరి మార్చుకోవాలని బండి సంజయ్ సూచించారు.

### నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరైన

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



- ఎన్నికల ప్రచారానికి సంబంధించి మూడు పోలీస్ స్టేషన్‌లలో రేవంత్ రెడ్డిపై కేసులు
- ఈ కేసుల విచారణ నిమిత్తం కోర్టుకు హాజరైన రేవంత్ రెడ్డి
- రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు ఉద్దేశపూర్వకంగా కేసులు నమోదు చేశారన్న న్యాయవాది

హైదరాబాద్,ఫిబ్రవరి20,(నిజం చెపుతాం) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని నాంపల్లిలో గల ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. ఎన్నికల ప్రచారానికి సంబంధించి ఆయనపై మూడు పోలీస్ స్టేషన్‌లలో కేసులు నమోదయ్యాయి. నల్గొండ టూటౌన్ పోలీస్ స్టేషన్, బేగంబజార్ పోలీస్ స్టేషన్, మెదక్ జిల్లాలోని కౌడిపల్లి పోలీస్ స్టేషన్లలో ఈ కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల విచారణ నిమిత్తం ఆయన కోర్టుకు హాజరయ్యారు. రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కేసులు నమోదు చేసిందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ తిరుపతి వర్మ కోర్టుకు తెలిపారు. అనంతరం తదుపరి విచారణను వచ్చే నెల 23వ తేదీకి వాయిదా వేశారు.



## ఢిల్లీ సీఎంగా రేఖా గుప్తా ప్రమాణం..

- ఆమె చేత ప్రమాణం చేయించిన లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా
- మంత్రులుగా పర్వేశ్ శర్మ, సాహిబ్ సింగ్, అశీశ్ సూద్, మంజీందర్ సింగ్ తదితరులు ప్రమాణం
- ఈ కార్యక్రమానికి హాజరైన ప్రధాని మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి20,(నిజం చెపుతాం) ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ప్రమాణస్వీకారం చేశారు. ఆమె చేత లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ప్రమాణం చేయించారు. అలాగే మంత్రులుగా పర్వేశ్ శర్మ, సాహిబ్ సింగ్, అశీశ్ సూద్, మంజీందర్ సింగ్, రవీందర్ ఇంద్రజ్ సింగ్, కపిల్ మిశ్రా, పంకజ్ కుమార్ సింగ్ ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ఏపీ సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఎన్‌డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు.

## భారీగా డ్రగ్స్ పట్టివేత..

- హైదరాబాద్‌లో డ్రగ్స్? కలకలం సృష్టించాయి
- అంతరాష్ట్ర ముఠాను పట్టుకున్న పోలీసులు
- వారి దగ్గరి నుంచి భారీగా డ్రగ్స్ స్వాధీనం
- నిందితురాలి వద్ద రూ.6 లక్షల విలువ చేసే 60 గ్రాముల డ్రగ్స్, మొబైల్ ఫోన్ స్వాధీనం



హైదరాబాద్,ఫిబ్రవరి20,(నిజం చెపుతాం) హైదరాబాద్‌లో, సైబరాబాద్ పోలీసులు తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో అంతరాష్ట్ర మహిళ డ్రగ్ పెడ్లర్‌ను అరెస్ట్ చేశారు. బెంగళూర్‌కు చెందిన శతాబ్ది మన్నాను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితురాలి వద్ద రూ.6 లక్షల విలువ చేసే 60 గ్రాముల డ్రగ్స్, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు ఆఫ్రికాకు చెందిన వారెన్ కొకరంగో పరారీ అయ్యాడు. ఇవాళ(గురువారం) మాదాపూర్ డీసీపీ వినీత్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. నిన్న (బుధవారం), సైబరాబాద్ మియాపూర్ పోలీసుల దాడులు జరిపారని చెప్పారు. బెంగళూర్ నుంచి వచ్చిన మహిళ శతాబ్ది మన్న (24) వద్ద 60 గ్రాముల డ్రగ్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. డ్రగ్ సరఫరా చేస్తున్న ప్రధాన నిందితుడు ఆఫ్రికాకు చెందిన వారెన్ కొకరంగో పరారీలో ఉన్నారని అన్నారు. బెంగుళూరులో గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన శతాబ్ది మన్నా పట్టుబడ్డారని చెప్పారు. అక్కడే ఆఫ్రికాకు చెందిన విద్యార్థి వారెన్ కొకరంగోతో పరిచయం ఏర్పడిందని అన్నారు.

## హైడ్రా విధుల్లో డీఆర్ఎఫ్ పాత్ర చాలా కీలకం

- ఔట్ సోర్సింగ్ విధానంలో 357 మందిని తీసుకున్న హైడ్రా
- అంబర్‌పేట పోలీసు శిక్షణ మైదానంలో వారం రోజుల పాటు శిక్షణ
- ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు స్పందించాలన్న రంగనాథ్

హైదరాబాద్,ఫిబ్రవరి20,(నిజం చెపుతాం) హైదరాబాద్ నగరంలో హైడ్రా నిర్వహిస్తున్న విధుల్లో డీఆర్ఎఫ్ బృందాల పాత్ర కీలకమని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. డీఆర్ఎఫ్‌లోకి అవుట్ సోర్సింగ్ విధానంలో కొత్తగా నియమితులైన 357 మంది సిబ్బంది శిక్షణ ప్రారంభోత్సవంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ లక్ష్యాలు, ప్రజల అంచనాలకు అనుగుణంగా హైడ్రా పనిచేస్తోందని ఆయన తెలిపారు. డీఆర్ఎఫ్‌లోకి అవుట్ సోర్సింగ్ విధానంలో నియమితులైన సిబ్బందికి హైదరాబాద్‌లోని అంబర్‌పేట పోలీసు శిక్షణ మైదానంలో వారం రోజుల పాటు శిక్షణ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజల ప్రాణాలతో పాటు ఆస్తి నష్టాన్ని తగ్గించడంలో డీఆర్ఎఫ్ పాత్ర ఎంతో ముఖ్యమైనదని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం హైడ్రా విధులు కూడా అదనంగా చేరాయని తెలిపారు. హైడ్రాపై ఉన్న నమ్మకంతో ప్రభుత్వం పలు బాధ్యతలు అప్పగిస్తోందని, వాటిని సక్రమంగా నెరవేర్చాలని ఆయన సూచించారు.



## కమ్యూనిస్టులను విమర్శించే నైతిక హక్కు కేసీఆర్‌కు లేదు

**కేసీఆర్ బీజేపీకి, నరేంద్ర మోదీకి భయపడుతున్నారా?: కమ్యూనిస్టు పార్టీల ప్రశ్న**

- కమ్యూనిస్టులు కాంగ్రెస్ పార్టీకి తొత్తులుగా మారారాన్న కేసీఆర్ వ్యాఖ్యలపై ఆగ్రహం
- కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని కూనంనేని సాంబశివరావు డిమాండ్

హైదరాబాద్,ఫిబ్రవరి20,(నిజం చెపుతాం) తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బీజేపీకి భయపడుతున్నారా? లేక ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి భయపడుతున్నారా? అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ప్రశ్నించారు. కమ్యూనిస్టులు కాంగ్రెస్ పార్టీకి తొత్తులుగా మారారన్న కేసీఆర్ వ్యాఖ్యలను ఆయన ఖండించారు. కమ్యూనిస్టులను విమర్శించే నైతిక హక్కు కేసీఆర్‌కు లేదని ఆయన అన్నారు. గత ఎన్నికల్లో బీజేపీకి లాభం చేకూరేలా కేసీఆర్ వ్యవహరించారని ఆరోపించారు. బీజేపీ పట్ల బీఆర్ఎస్ వైఖరి ఏమిటో చెప్పాలని ప్రశ్నించారు. కమ్యూనిస్టులపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఖండించారు. కేసీఆర్‌కు సహకరిస్తే కమ్యూనిస్టులు త్యాగధనులు అవుతారు, లేకుంటే ఇతర పార్టీలకు తొత్తులు అవుతారా అని నిలదీశారు. కమ్యూనిస్టులపై చేసిన వ్యాఖ్యలను కేసీఆర్ వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కమ్యూనిస్టుల త్యాగాలు కేసీఆర్‌కు బాగా తెలుసునని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి పదవి లేకుండా కేసీఆర్ ఉండలేరా అని ప్రశ్నించారు. ప్రతిపక్ష నాయకుడిగా ప్రజల పక్షాన పోరాడాలని సూచించారు.



## జగన్‌తో స్నేహంగా ఉంటూ జలదోపిడీకి సహకరించారు



- కృష్ణా జలాల్లో తెలంగాణకు 200 టీఎంసీలు సరిపోతాయని చెప్పారని ఆగ్రహం
- జగన్ హయాంలో పోతిరెడ్డిపాడు సామర్థ్యం పెంచినా కేసీఆర్ మౌనంగా ఉన్నారని విమర్శ

హైదరాబాద్,ఫిబ్రవరి20,(నిజం చెపుతాం) కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌తో స్నేహంగా ఉంటూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన జల దోపిడీకి సహకరించారని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆనాడు ఏపీ ప్రభుత్వం చేసిన జల దోపిడీకి కేసీఆర్ ప్రభుత్వం సహకరించిందని అన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 200 టీఎంసీలు సరిపోతాయని చెప్పిన ఘనత బీఆర్ఎస్‌దేనని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కృష్ణా జలాల్లో500 టీఎంసీల కోసం పోరాడుతున్నామని ఆయన స్పష్టం చేశారు.

## వాటా మేరకే నీటిని వినియోగించుకుంటున్నాం

- ఏపీ జల దోపిడీకి పాల్పడుతోందని ఉత్తమ్ కుమార్ రెడ్డి సహా పలువురి ఆరోపణ
- కృష్ణా జలాల్లో అధిక నీటిని వాడుకుంటున్నామనే ఆరోపణలను కొట్టిపారేసిన చంద్రబాబు

అమరావతి,ఫిబ్రవరి20,(నిజం చెపుతాం) మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు తెలంగాణ రాష్ట్రానికి చెందిన పలువురు నాయకులు ఆంధ్రప్రదేశ్ జల దోపిడీకి పాల్పడుతోందంటూ చేసిన ఆరోపణలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పందించారు. కృష్ణా నదిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధిక నీటిని వాడుకుంటుందన్న తెలంగాణ నేతల వాదనలో ఎటువంటి వాస్తవం లేదని ఆయన స్పష్టం చేశారు. కృష్ణా జలాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించిన వాటా మేరకే నీటిని వినియోగిస్తున్నట్లు ఆయన తెలిపారు.



## తుంగభద్రలో గల్లంతైన మహిళా డాక్టర్ మృతి

- విహారయాత్రలో ఈత సరదా మిగిల్చిన విషాదం
- తుంగభద్రలో యువ వైద్యురాలి మృతి
- 25 అడుగులపై నుంచి నీళ్లలోకి దూకిన వైద్యురాలు

ఆ మహిళా వైద్యుల బృందం చేసిన విహార యాత్ర విషాదయాత్రగా మిగిలింది. సరదాగా ఈతకు దిగితే వారిలో ఒకరు గల్లంతయ్యారు. సహాయక బృందాలు రంగంలోకి దిగినా అప్పటికే ఆలస్యమైంది. మృతదేహాన్ని మాత్రమే వెలికి తీయగలిగారు. కర్ణాటకలోని కొప్పల్ జిల్లాలోని తుంగభద్ర నది వద్ద ఈ విషాదం జరిగింది. మృతురాలు హైదరాబాద్‌కు చెందిన 27 ఏళ్ల యువ వైద్యురాలు అనన్య రావు.



# నిరుపేద పెళ్లికి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వట్టికోటి శేఖర్



కోతులారం,ఫిబ్రవరి20,(నిజం చెపుతాం):కొంపల్లి గ్రామానికి చెందిన బోయపర్తి లచ్చయ్య కుమార్తె ప్రశాంతి వివాహానికి పెళ్లి ప్రతీక తో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు వట్టికోటి శేఖర్ ని ఆహ్వానించారు బోయపర్తి లచ్చయ్య. ఈ నేపథ్యంలో వివాహానికి వారి కుటుంబానికి 10,000/-పదివేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వట్టి కొట్టి శేఖర్.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోయపర్తి లింగయ్య గారు,జాల జంగయ్య,బోయపర్తి గణేష్,ఒగ్గుసైదులు,బోయపర్తిసంజీవ,రామలింగయ్య,గిరి,సాయికుమార్,శంకర్,తదితరులు,పాల్గొన్నారు.

# నరేంద్ర మోదీ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేసిన ఆర్యవైశ్య సంఘం నాయకులు




ఆలేరు ఫిబ్రవరి 20 (నిజం చెపుతాం) ఇటీవల జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో ఆర్యవైశ్య వర్గానికి చెందిన రేఖా గుప్తా ను ముఖ్యమంత్రిగా నియమించినందుకు గాను యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ఆర్యవైశ్య భవనం వద్ద గురువారం నాడు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.అలాగే 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించడం జరిగినదనీ,అలాగే ముఖ్యమంత్రిగా రేఖా గుప్త ను నియమించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ రేఖా గుప్తా కు శుభాకాంక్షలు ఈ ప్రకటనలో తెలియజేశారు.సామాజిక వర్గాల్లో అందరికీ సరైన ప్రాతినిథ్యం కల్పించేది భారతీయ జనతా పార్టీ ఒక్కటే అని ప్రజలందరూ గమనించాలన్నారు.అలాగే రాబోయే రోజుల్లో ప్రజలందరూ కూడా భారతీయ జనతా పార్టీని ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పసుపు నూరి వీరేశం,ఐడియా శ్రీనివాస్,జిల్లా కమిటీ నాయకులు సిహెచ్.ప్రకాష్,సముద్రాల సత్యం,తాటికొండ ఉపేందర్,గందే అంజయ్య,పట్టణ సంఘ సభ్యులు ప్రొద్దుటూరు ఉపేందర్,తోట ప్రశాంత్, పొద్దుటూరి మల్లికార్జున్,నాగబండి జగదీష్,పొద్దుటూరి కుమార్, మూరారిశెట్టి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర క్రీడలకు బయలుదేరిన ఆలేరు కబడ్డీ క్రీడాకారిణులు



ఆలేరు ఫిబ్రవరి 20 (నిజం చెపుతాం) ఫిబ్రవరి 20వ తేదీ నుండి 23వ తేదీ వరకు వికారాబాద్ పట్టణంలో జరుగు 34వ రాష్ట్ర కబడ్డి పోటీలకు యాదాద్రి భువనగిరి సబ్ జూనియర్ బాల బాలికల జట్లు ఆలేరు నుండి వికారాబాద్ కు బయలుదేరాయి. ఈ క్రీడలకు వెళ్ళే వారికి స్థానిక ఎస్సై రజినీ కర్ హాజరై వారికి ప్రోత్సాహకం అందించారు.క్రీడాకారులకు దుస్తులు పులేపాక అశోక్,రవాణా ఖర్చులకు కనుకుల సిద్ధారెడ్డి సైదాపురం వారు అందజేశారు.దాతలకు,అతిధులకు,క్రీడాకారులకు కోచ్ మేనేజర్లకు,జిల్లా కబడ్డి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య,కోశాధికారి గంధమల్ల కుమార్ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ మాదాను జోసఫ్,కబడ్డీ అసోసియేషన్ సహాయ కార్యదర్శి చిందం విజయ్,పూల చంద్రకుమార్,యాట సందీప్,ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు అనీఫ్,పిడి వరలక్ష్మి,బాలికల కోచ్ సాత్విక,మాజీ ఎంపిటిసి ఆనంద్ మరియు బలరాం ,ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన భీమగాని నరసింహ గౌడ్



యాదగిరిగుట్ట,ఫిబ్రవరి20(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట మండలం చిన్న కందుకూర్ గ్రామానికి చెందిన కందుకూరి (కమ్మరి) భాస్కర్ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ యుజన విభాగం జిల్లా నాయకుడు భీమ గాని నరసింహ గౌడ్ గురువారం పరామర్శించి,రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్...

## -ఆడంబరాలతో కాలయాపన చేస్తున్న రేవంత్ సర్కార్
## -పదేళ్లలో బీఆర్ఎస్ చేసిందే అభివృద్ధి
## -మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్యగౌడ్



రాజపేట,ఫిబ్రవరి20(నిజంచెపుతాం) కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ప్రజలందరికీ కష్టాలు తప్పడం లేదని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ అన్నారు.రాజాపేట మండలం నేమిల గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు తాటిచెట్టు పై నుండి పడి చనిపోయిన పాల సిద్దులు కుటుంబాన్ని శుక్రవారం రాజాపేట బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలసి పరామర్శించి,బీఆర్ఎస్ పార్టీ పక్షాన అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం రాజపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. ఈ ప్రభుత్వం చేనేత కార్మికులతో సహా కుల వృత్తులకు ప్రాధాన్యత ఇవ్వకుండా కులవృత్తులు ఆత్మహత్యలు చేసుకునే విధంగా ప్రభుత్వం చేస్తున్నట్టు వైనం కనబడుతుంది. సేఫ్టీమోకులు గీతా కార్మికులకు ఇంతవరకు ఇవ్వలేదు. సేఫ్టీ మోకులు ఇస్తే ప్రమాదాల నివారణ జరుగుతుందని ఆనాడు కెసిఆర్ ఆలోచన చేస్తే అది కూడా ఇవ్వకుండా, ఈ రాష్ట్రంలో 9 కోట్ల 80 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా కూడా ఈ15 నెలల్లో ఒక్క రూపాయి కూడా విడుదల చేయకుండా మోసం చేస్తుందని, ఈ నాడు నేత కార్మికులు సుమారు 45 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు, ఆటో కార్మికులు 57 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు, గీత కార్మికులైతే లెక్కకు మించి దాదాపు ప్రమాదవశాత్తు ఆత్మహత్యలతోనే చాలామంది చనిపోయారు. అన్నదాతలైతే ఈ రాష్ట్రంలో 475 మంది అప్పుల బాధకు ఆత్మహత్యలు చేసుకున్నారని,ఒకప్పుడు అభివృద్ధి పథంలో ఉన్నటువంటి తెలంగాణ ఇవాళ ఆత్మహత్యల తెలంగాణ గా మారిందని చదువుకునేటువంటి విద్యార్థులు గురుకులాల్లో చదువుతున్నటువంటి విద్యార్థులు కూడా పురుగులు అన్నంతోని వసతులు లేక అనేక ఇబ్బందులతో ఆత్మహత్యలు చేసుకున్నారని, రైతులకు రైతు రుణమాఫీ కాలేదని, రోజుకు అబద్ధం చెపుతూ ప్రజలను మోసం చేసి ఏదో విధంగా పబ్బం గడుపుకోవాలని రైతులకు దాదాపుగా 35% కూడా రుణమాఫీ జరగలేదని, రుణమాఫీ జరిగిందని గొప్పలు చెప్పుకుంటున్నారు మళ్లీ రైతు భరోసా ఇస్తామని చెప్పుకుంటూ, ఎకరం అన్నారు రెండు ఎకరాలు అన్నారు మూడెకరాలు అన్నారు చివరకు 10 గుంటలు ఉన్న రైతుకు కూడా రాలేదని ఎద్దేవా చేశారు. రైతులను మోసం చేయడానికి రేవంత్ సర్కార్ ముఖ్యంగా ఈ రాజపేట మండలంలో అనేకమంది పాడి పరిశ్రమ మీద ఆధారపడి జీవిస్తున్నారు నాలుగు రూపాయలు లీటర్లు బోనస్ ఇస్తామని చెప్పి పేర్కొన్నారు ఒక్క రూపాయి పెంచకుండా పాడి రైతులను కూడా మోసం చేశారని, ఏ ఒక్క పని కూడా జరగలేదు, లక్ష రూపాయలు కల్యాణ లక్ష్మికి అదనంగా తులం బంగారం అదనంగా ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారన్నారు. కేసీఆర్ బాలింతలకు పౌష్టికాహారం కోసం కేసీఆర్ కిట్టు ఇస్తే కెసిఆర్ మీద కోపంతో కేసీఆర్ కిట్టును కూడా ఆపేశారు అదేవిధంగా మహిళలకు ప్రతినెల 2500 అకౌంట్లో వేస్తానని చెప్పినటువంటి మాట, మహిళలందరూ పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతున్నారు. 2500 రూపాయలు అకౌంట్ లో వేయకుంటే కచ్చితంగా నిలదీసే పరిస్థితి వస్తుందని, తెలంగాణ పార్టీ ఆవిర్భవించి25 సంవత్సరాలు అవుతున్న,టీఆర్ఎస్,బీఆర్ఎస్ గా మారిన మార్చి లేదా ఏప్రిల్లో సిల్వర్ జూబ్లీ వేడుకలు అన్ని గ్రామాల్లో జరుపుకోవాలని కేసిఆర్ పిలుపునిచ్చారని తెలంగాణ రాష్ట్రానికి కాపాడేది కేవలం టిఆర్ఎస్ పార్టీ అని రాజకీయ పబ్బం గడుపుకోవడానికి కాంగ్రెస్ బిజెపి పార్టీలు పనిచేస్తున్నాయని కానీ ఇవాళ తెలంగాణను అన్ని విధాల కాపాడుకునే పార్టీ టిఆర్ఎస్ పార్టీ అని దీనికి గెలుపు, ఓటములు లెక్కలేదని తెలంగాణ ప్రజలు ప్రజలు సుభిక్షంగా ఉండాలని కెసిఆర్ ఆకాంక్షాన్ని రాజకీయాలను పక్కనపెట్టి తెలంగాణలో కాపాడుకునేది బీఆర్ఎస్ పార్టీ అని తెలంగాణలో ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నదాని, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఈ రంగం కూడా అభివృద్ధి చెందలేదని, అనేక రకాలుగా కమిషన్లకు కక్కుర్తి పడి తెలంగాణను కాపాడాలని సోయి రేవంత్ రెడ్డికి ఎక్కడ లేదని, జిడిపి పడిపోయిందని వారి జేబులు నింపుకోవడానికి ఇవాళ కాంగ్రెస్ నాయకులు రేవంత్ రెడ్డి సర్కార్ పనిచేస్తుందని తెలంగాణను కాపాడే బాధ్యత టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని కెసిఆర్ దిశ నిర్దేశం, ఆయన ఆలోచన కోసం తెలంగాణలో ముందు భావితరాలకు పునర్నిర్మాణ అంకితం కావాలని తెలంగాణను కాపాడుకోవాలని, ఈ సంవత్సరం అంతా తెలంగాణ రాష్ట్ర సాధనలో కెసిఆర్ పాత్ర, అహింసా లేకుండా అద్భుతంగా తెలంగాణ సాధించిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందని అదేవిధంగా గత పది సంవత్సరాలుగా గొప్పగా భారతదేశ చిత్రపటంలో కెసిఆర్ పరిపాలన ఒక సువర్ణ అక్షరాలతో నిలిచిపోయే విధంగా చూసినటువంటి పరిపాలన. రైతు బంధు కావచ్చు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ఇవాళ ఆలేరు నియోజకవర్గానికి వచ్చే నీళ్లు ఇవాళ కాలేశ్వరం నుంచి మల్లన్న సాగర్ ద్వారా వచ్చే నీళ్లు ఆనాడు కాలువలు తవ్వినే కదా కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ వచ్చినాక ఏ ఒక్కటన్నా టెండర్లు వేశారా. జెసిబి లతో కాలువలు తవ్వారా ఇవ్వాళ వచ్చే నీరు కెసిఆర్ ఇచ్చిన నీళ్లు కెసిఆర్ కు ఆలేరు నియోజకవర్గ, యాదాద్రి జిల్లా ప్రజలంతా రుణపడి ఉన్నారని, కెసిఆర్ నాయకత్వంలో సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, మదర్ డైరీ మాజీ డైరెక్టర్ వెంకట్ రామ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గోపాల్, మాజీ ఎంపీపీ బాలమణి, మండల మహిళా అధ్యక్షురాలు బాలలక్ష్మి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు గుర్రం నరసింహులు, గుంటి కృష్ణ, రైతు జేఏసీ కన్వీనర్ ఎర్ర గోకుల జశ్వంత్, సెక్రెటరీ జనరల్ సంధిలా భాస్కర్, యువజన నాయకులు పల్లె సంతోష్, బెడిదే వీరేశం, బొంగోని ఉప్పలయ్య, వరుణ్ రమేష్, డొంకెన మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సిరెడ్డి గెలిస్తేనే ఓటర్ గెలిచినట్లు - చావ రవి

ఆలేరు ఫిబ్రవరి 20 (నిజం చెపుతాం) ఫిబ్రవరి 27వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గలలో ఉపాధ్యాయ,అధ్యాపక సంఘాల ఉమ్మడి అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని అత్యధిక మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలిపించాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి కోరారు.నర్సిరెడ్డి గెలిస్తేనే ఓటర్ గెలిచినట్లని,ఇంకెవరు గెలిచినా వారు వెంటనే అధికార పార్టీలో చేరిపోయే అవకాశవాదులేనని,అప్పుడు ఓటర్ ఓడిపోతారని అన్నారు.నర్సిరెడ్డి మాత్రమే గత ఆరేళ్ళుగా నిజమైన ఉపాధ్యాయ ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారని అన్నారు.నిత్యం నియోజకవర్గంలో పర్యటిస్తూ విద్యారంగం,ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని,నర్సిరెడ్డి చొరవతోనే టెట్ వివాదం పరిష్కారమైందని,వేలాది మంది ఉపాధ్యాయులకు బదిలీలు,పదోన్నతులు వచ్చాయని అన్నారు.తనకు మంజూరైన నియోజకవర్గ అభివృద్ధి నిధులను 100 శాతం పాఠశాలలు,కళాశాలల అభివృద్ధికి కేటాయించారని,ముఖ్యమంత్రి సహాయనిధి నుండి పేదలకు వైద్య సహాయం కోసం నాలుగున్నర కోట్లు మంజూరు చేయించారని తెలిపారు.యాదాద్రి భువనగిరి జిల్లాలోని పలు పాఠశాలలను రవి సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలపై మాట్లాడారు. అనంతరం ఆలేరు లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నెల మొదటి తేదీన వేతనాలు ఇస్తామన్న హామీ మోడల్ స్కూల్స్, గురుకులాలు, కెజిబివిల్లో అమలు జరగడం లేదన్నారు.రెండేళ్ళుగా ఉపాధ్యాయుల సప్లిమెంటరీ బిల్లులు, సెలవు జీతాలు,మెడికల్ రీయింబర్స్ మెంట్, జిపిఎఫ్,జిఎల్ఐ తదితర బకాయిలు ట్రెజరీలో ఆమోదం పొందినప్పటికీ ఇకుబేర్ లో పెండింగ్ లో ఉన్నాయని,రిటైరైన ఉద్యోగుల గ్రాట్యుటీ,కమ్యుటేషన్ తదతర రిటైర్మెంట్ బెనిఫిట్స్ సంవత్సర కాలంగా విడుదల కాక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సర్వీసు నిబంధనలు రూపొందించి డిఈఓ,డిప్యూటీ ఇఒ, ఎంఈఒ,డైట్,బిఈడి కళాశాల అధ్యాపకుల పదోన్నతులు చేపట్టాలని,గురుకులాల పనివేళలను విద్యార్థులకు,ఉపాధ్యాయులకు అనుకూలంగా శాస్త్రీయంగా నిర్ణయించాలని,కెజిబివి ఉద్యోగులకు పేస్కేలు ఇవ్వాలని,కేర్ టేకర్లను నియమించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ముక్కెర్ల యాదయ్య, మెతుకు సైదులు, టాప్ర రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగా అరుణమ్మ ,జిల్లా



ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి బాలరాజు,సీనియర్ నాయకులు పెండెం నాగర్జున,కృష్ణారెడ్డి,%ఖూఖుఖీ% మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు వై.వెంకటేశ్ యాదవ్,ఎండి .సయ్యద్,జిల్లా కమిటీ సభ్యులు బి.నర్సిరెడ్డి,కార్యకర్తలు వి.సిద్దేశ్వర్,కే.సత్యనారాయణ,ఎ.నరేష్,పి.భాస్కరాచారి,సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు లో శోభాయమానంగా శివాజీ మహారాజ్ శోభాయాత్ర





ఆలేరు ఫిబ్రవరి 20 (నిజం చెపుతాం) హిందూ హృదయ సామ్రాట్ శ్రీ శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో స్థానిక వివేకానంద విగ్రహం నుండి కనకదుర్గ దేవాలయం వరకు అయిలీ సందీప్ గౌడ్ మరియు పాశికంటి సంపత్ ల ఆధ్వర్యంలో శోభాయాత్ర కార్యక్రమన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ మహారాష్ట్రలోని పూణే జిల్లాలోని శివనేని కోటనందు 1630 ఫిబ్రవరి 19న శాహాజి మరియు జిజియా భాయ్ దంపతులకు జన్మించడం జరిగింది.శివాజీ మొదటి గురువు తన తల్లి,తాను శివాజీ కి ఇతర మహిళల పట్ల ఎలా గౌరవంగా ఉండాలో నేర్పింది, అలాగే తాను పుట్టిన భూమి మీద ప్రజలతో ఎలా మెలగాలో నేర్పింది ఇక శివాజీ తండ్రి షాహాజీ ఒక గొప్ప మహారాజు మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించిన గొప్ప వ్యక్తి శివాజీ తన చిన్న వయసు 16 వ సంవత్సరంలో కత్తి పట్టి తన తండ్రి వద్ద నుండి అన్ని రకాల యుద్ధ తంత్రాలు నేర్చుకున్నాడు.యుద్ధం చేసే సమయంలో ఎత్తులకు పై ఎత్తులు వేయడంలో శివాజీ మహా గొప్ప వీరుడ్ని గర్వించుకోదగ్గ విషయం అని అలాగే ఆ రోజుల్లో మొగలులతో ఎన్నో యుద్ధాలు చేసి విజయం పొందారరని గుర్తు చేశారు.ఆ రోజుల్లో మన హైదరాబాద్ కి కూడా విచ్చేసి హైదరాబాదు నుండి శ్రీశైలం వెళ్లి భ్రమరాంబిక అమ్మవారిని దర్శించుకుని,తన ఆశీస్సులు తీసుకోవడం జరిగింది.అలాగే అమ్మవారు కూడా శివాజీ మహారాజ్ కు తన చేతిలో ఉన్న ఖడ్గాన్ని బహుమతిగా ఇవ్వడం జరిగిందనీ అందుకే ఇప్పుడు మన హిందువులు ఉన్న పరిస్థితిలో మన ధర్మాన్ని మనమే కాపాడుకకోవడం మన చేతుల్లోనే ఉంది అన్నరు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్,బడుగు జహంగీర్,పట్టణ అధ్యక్షులు నంద గంగేష్,మండల అధ్యక్షులు కుమారస్వామి,యాదగిరి గుట్ట పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్,కళ్లెం రాజు,మైదం భాస్కర్,పేరపు ఆనంద్ వినయ్,అనిల్,శ్రావణ్,కటకం వెంకటేష్ పెద్ద సంఖ్యలో హిందూ బంధువులు అందరూ పాల్గొన్నారు.

## రాజీవ్ స్మారక ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



చౌటుప్పల్,ఫిబ్రవరి 20 (నిజం చెపుతాం):చౌటుప్పల్ మండల కేంద్రంలో రాజీవ్ స్మారక ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రావుల మాధవరెడ్డి సహకారంతో చౌటుప్పల్ మున్సిపాలిటీ 13వ వార్డు రాంనగర్ కు చెందిన ఉప్పలపల్లి మాదయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా అతనిభార్య ఉప్పలపల్లి సత్తమ్మకు 15 వేల రూపాయల నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు.

### జై కేసారం గ్రామవాసికి ఆర్థిక సహాయం ...

మండల పరిధిలోని జెకేసారం గ్రామానికి చెందిన తాటి అంజయ్య కుమారుడు తాటి కిష్టయ్య కుటుంబానికి కూడా 15 వేల రూపాయల నగదును ట్రస్ట్ కార్యదర్శి ఎంఏ ఖాయ్యుం ద్వారా ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఎంఏ ఖాయ్యుం మాట్లాడుతూ రాజీవ్ స్మారక ట్రస్ట్ ద్వారా నిరుపేద కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మాజీ వార్డ్ మెంబర్ ఎస్.కె జానీ బాయ్,పల్చం సత్యం, నయిమ్,సౌధాగర్, శ్యామకూర రాజయ్య మరియు జై కేసారం మాజీ సర్పంచ్ జీంద్రు అంజిరెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు ఢిల్లీ శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ తూర్పునూరి సైదులు,మాధగోని శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు హాస్పటల్ వద్దు ప్రభుత్వ హాస్పిటల్ ముద్దు

**- మండల గ్రామీణ ప్రాంతా ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందిస్తాం**
**- ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల వైద్య పరీక్షలు అందిస్తున్నాం**
**- వైద్యాధికారి డాక్టర్ కె.విజయ్**

మోటకొండూరు: ఫిబ్రవరి 20(నిజం చెపుతాం)మోటకొండూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఈనెల 12వ తేది బుధవారం రోజు చందేపల్లి గ్రామానికి చెందిన బొట్ల స్వప్న వయస్సు 48 సంవత్సరాలు చందపల్లి గ్రామం నుండి మోటకొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఆమె తల వెనుక భాగంలో పెద్ద చీము గుడ్డతో తీవ్రమైన నొప్పితో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావడం జరిగింది. స్థానిక డాక్టర్ విజయ్ చూసి అక్కడి వైద్య సిబ్బందితో కలిసి యాంటీబయోటిక్స్, సెలెన్స్ ఇతర మందులతో రెండు రోజులకు ఒకసారి డ్రెస్సింగ్ చేసి పూర్తిగా ఇన్ఫెక్షన్ తగ్గే వరకు చికిత్స చేయడం జరిగింది. ట్రీట్మెంట్ అనంతరం పేషెంట్ బోట్ల స్వప్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారికి వారి సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుతూ...ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నేను ఏ ప్రైవేటు ఆసుపత్రికి వైద్యం కోసం వెళ్లిన కనీసం 20 నుంచి 30వేల రూపాయల వరకు ఖర్చు అయ్యేది.డాక్టరు విజయ్ సిబ్బంది. నాకు ఇక్కడ పూర్తి స్థాయిలో ఉచితంగా చికిత్స చేసి నయం చేసి మంచి మందులతో తగ్గించారు అని ఆమె సంతోషాన్ని వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా స్థానిక వైద్యాధికారి కె.విజయ్ మాట్లాడుతూ... మోటకొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆసుపత్రిలో మీకు వైద్య సేవలను పూర్తి స్థాయిలో అందిస్తామని ఈ మోటకొండూరు మండల ప్రాంత ప్రజలు వైద్యం కోసం ప్రైవేటు ఆసుపత్రికి డబ్బులు వృధా చేసుకోకూడదని అన్నారు. అన్ని రకాల రక్త పరీక్షలు,చేస్తున్నాము. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం నిర్వహించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రజలు



వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టరు మోహ్ సెస్, సూపర్వైజర్స్,నరసయ్య,సుగుణ,హెల్త్ అసిస్టెంట్,సైదులు,యాకయ్య,అంజయ్య,రోగులు తదితరుల పాల్గొన్నారు.

# కృషి ఐటిఐ కళాశాలలో మెగా జాబ్ మేళా

**- నిరుద్యోగులకు గొప్ప శుభవార్త**
**- కృషి ఐటిఐ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 20(నిజం చెపుతాం)నిర్మాణ స్వచ్ఛంద సంస్థ మరియు కృషి ఐటిఐ పారామెడికల్ ఇనిస్టిట్యూట్ భువనగిరి వారి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా ఈ నెల 22వ తేది శనివారం రోజు నిర్వహింస్తున్నము అని కృషి ఐటిఐ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ చెప్పారు. ఇందులో 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల వయస్సు వరకు ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించబడును అని అన్నారు. నిర్మాణ సంస్థ ఆర్గనైజర్ సంపత్ మాట్లాడుతూ...విద్యార్థతలు టెన్త్ లేదా ఇంటర్ లేదా డిగ్రీ లేదా పీజీ మరియు బిటెక్ మరియు ఐటిఐ విద్యార్థులు అర్హులు కావున ఈ సదవకాశాన్ని వినియోగించుకొని మీ భవిష్యత్తును తీర్చిదిద్దుకోగలరని ఆశిస్తున్నాము అని అన్నారు.తీసుకురావలసిన ధ్రువపత్రాలు(జిరాక్స్) ఎస్ఎస్సి



మెమో,ఇంటర్ మెమో,బిటెక్ మెమో పిజి మెమో,ఐటిఐ మెమో, రెండు పాస్ ఫోటో సైజ్ ఫోటోలు ఆధార్ కార్డ్ రెజ్యూమ్ తీసుకు రాగలరు ఇందులో ఫార్మా బ్యాంకింగ్ బిపిఓ ఆటోమొబైల్స్ ఎలక్ట్రానిక్ సంబంధించిన సంస్థలు పాల్గొంటున్నాయి. సంప్రదించాల్సిన నెంబర్లు కృషి ఐటిఐ పారామెడికల్




ఇనిస్టిట్యూట్ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ సెల్ 9246969401, ప్లేస్మెంట్ ఆఫీసర్లు రమేష్ 9948556767, యాకుబ్ బాబా 8247825208,శ్రావణ్ రెడ్డి,9948607537 మొబైల్ నెంబరుకు సంప్రదించి మీ యొక్క సందేహాలను నివృత్తి చేసుకొనగలరు.

## బ్యాంక్ ఖాతాలు అందరికీ అవసరం




ఆలేరు ఫిబ్రవరి 20 (నిజం చెపుతాం) బ్యాంకు ఖాతాలు విద్యార్థులు అందరికీ అవసరమని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆలేరు మేనేజర్ యాగటీల చంద్రశేఖర్ అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో మండల కేంద్రమైన ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్సిసి ఆధ్వర్యంలో నూతన బ్యాంకు ఖాతాల ఓపెనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులందరికీ బ్యాంకు ఖాతాలు చాలా అవసరమని ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి విషయానికి అకౌంట్లు ముఖ్యమని,అందుకే తాము విద్యార్థులు అందరికీ బ్యాంకు ఖాతాలు అందజేయనున్నామని తెలిపారు.స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విద్యార్థులకు విద్యాపరమైన రుణాలతో పాటు ఎన్నో అవకాశాలను కల్పిస్తుందని అన్నారు.అందరూ తప్పనిసరిగా బ్యాంకు ఖాతాలు తెరిపించుకోవాలని తెలిపారు.ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రావుల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు స్కాలర్షిప్లకు గాని,ట్రాన్స్పోర్ట్ కు సంబంధించిన డబ్బులకు గాని రకరకాల పోటీ పరీక్షలకు బ్యాంకు అకౌంట్లు తప్పనిసరిగా మారాయని, అలాంటి అకౌంట్లను ఇవ్వడానికి సహకరిస్తున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆలేరు వారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతున్నామని,ఈ అవకాశాన్ని విద్యార్థులు అందరూ ఉపయోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్సిసి అధికారి దూడల వెంకటేష్,కస్టమర్ సర్వీస్ పాయింట్ ఇంచార్జ్ రామ్మోహన్,ఉపాధ్యాయులు పోరెడ్డి రంగయ్య,పసుపులేటి నరేంద్ర స్వామి,జె.సైదులు,ఆర్.సైదులు, సత్యనారాయణ,శంకర్ రెడ్డి,శ్రీధర్,మల్లేశం,స్వర్ణలత,సుజారాణి,జ్ఞాన ప్రసూన,రాధిక తదితరులు పాల్గొన్నారు.

# దండు మల్కాపురం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం..

**- రెండు కార్లు డి ఇద్దరు మృతి**

చౌటుప్పల్ ఫిబ్రవరి 20(నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామ సమీపంలోని ఐఓసీఎల్ వద్ద జాతీయ రహదారిపై బుధవారం సాయంత్రం 6:00 గంటలకు ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. చౌటుప్పల్ సిఐ జి.మన్మధ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ పటాన్ చెరువుకు చెందిన సాఫ్ట్ వేర్ ఉద్యోగి సాయికుమార్(33),అతని భార్య మరియు కుమారుడు వీరాన్ష్ (5)నెలలు వీరు తమ అత్తగారి ఊరైన సూర్యాపేటకు వెళ్తుండగా దండు మల్కాపురం గ్రామం సమీపంలోని ఐఓసీఎల్ వద్ద సాయికుమార్ ప్రయాణం చేస్తున్న టీఎస్05 ఎఫ్ఎల్ 5567 కారు ఒక్కసారిగా డివైడర్ ను ఢీకొని పల్టీలు కొట్టి హైదరాబాద్ వైపు వెళ్తున్న ఏపీ 28 సిజె4244



కారును ఢీ కొట్టింది.సాయికుమార్ మరియు అతని 5 నెలల కుమారుడు వీరాన్స్ సంఘటన స్థలంలోనే మృతి చెందారు.అతని భార్యకు తీవ్ర గాయాలయ్యాయి.తన కళ్ళముందే భర్త మరియు కుమారుడు చనిపోవడంతో అతని భార్య తీవ్ర డిప్రెషన్ కు గురైందన్నారు. అంతేకాకుండా వీరు ఢీ కొట్టిన కారులో ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయని,వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉందన్నారు.వారిని మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని కామినేని హాస్పిటల్ కు తరలించామని, మృతదేహాలను చౌటుప్పల్ ప్రభుత్వ దవాఖాన లోని మార్చురికి తరలించినట్లు తెలిపారు.ఈ సంఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.ప్రమాదానికి కారణం అతివేగమేనని సిఐ తెలిపారు.

## రాజ్ న్యూస్ రిపోర్టర్ని పరామర్శించిన దైద రవీందర్

జనవరి 20 ( నిజం చెప్తా ) కట్టంగూరు మండలం ఐటిపాముల గ్రామంలో రాజ్ న్యూస్ ఎలక్ట్రాన్ మీడియా రిపోర్టర్ పోట్టపాక శ్రీనివాస్ మాతృమూర్తి అయిన పొట్టపాక ఎల్లమ్మ గారు మృతి చెందడంతో వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన దైద రవీందర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులుఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి కట్టంగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తాటిపాములకు పాపయ్య జిల్లా నాగరాజు అనంతుల బన్నీ వెంకన్న పల్లె జానీ ఈశ్వర్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు



## కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3వ విడత ఉచిత కంటి వైద్య శిబిరం

మునుగోడు ఫిబ్రవరి 20 (నిజం న్యూస్): మునుగోడు మండల కేంద్రంలోని ఫిబ్రవరి 23న మునుగోడులోని కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో (కేవలం చండూరు మున్సిపాలిటీ ప్రజలకు మాత్రమే) 3వ విడత ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు..కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకరా కంటి ఆస్పత్రి, ఫీనిక్స్ ఫౌండేషన్ సౌజన్యంతో నిర్వహించే ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోగలరు..వేదిక:- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి క్యాంపు కార్యాలయం మునుగోడుసమయం:- ఆదివారం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు గమనిక:- చండూరు మున్సిపాలిటీ నుండి పేషెంట్లను మునుగోడు వైద్య శిబిరానికి తీసుకురావడానికి రవాణా సదుపాయం కలదు...

## పెళ్లిరోజు సందర్భంగా శివ స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం



**- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,మాజీ జెడ్పిటిసి బొల్ల శివశంకర్**

చౌటుప్పల్,ఫిబ్రవరి20, (నిజం చెపుతాం): చౌటుప్పల్ మండల కేంద్రంలో గురువారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,సంస్థాన్ నారాయణపురం మండల మాజీ జడ్పిటిసి బొల్ల శివశంకర్-కవితల పెళ్లిరోజు సందర్భంగా చౌటుప్పల్ మండలం వలిగొండ రోడ్డులో గల నూతన శివాలయంలో శివ స్వాములకు,గురు స్వాములకు,దోర్నాల గజేందర్ పద్మశాలి గురు స్వామి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గురు స్వాములు అధిమూలం శంకర్,జులు శంకర్,బండి స్వామి,కుక్కల నర్సింహ్మా,భోగ నర్సింహ్మా,కోయడ కృష్ణ,వనం సత్యనారాయణ, ముప్పిడి కృష్ణ,పిట్టల సదానధం,తదితరులు,పాల్గొన్నారు.

# కరీంనగర్ డైరీ సీజ్ చేయడంతో తమ బ్రతుకులు రోడ్డున పడతాయని ఆవేదన...

**- వెంటనే సిజ్ చేసిన డైరీ ని పునరుద్ధరించాలని రోడ్డుపై బైటాయించిన పాడి రైతులు**
**- ఘటన స్థలానికి చేరుకున్న పట్టణ సిఐ వీరప్రసాద్**

ఇల్లంతకుంట ఫిబ్రవరి20( నిజం చెపుతాం )వేములవాడ అర్బన్ మండలం అగ్రహారంలోని కరీంనగర్ డైయిరీ పర్మిషన్ లేదనే కారణంతో గురువారం అధికారులు సీజ్ చేశారని పాడి రైతులు ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ముందస్తు సమాచారం లేకుండా ఏ విధంగా డైరీని సీజ్ చేస్తారని, డైరీ లేకుండా తమ పాలు ఇలా విక్రయించుకోవాలని ప్రధాన రహదారిపై రైతులు బైఠాయించారు. విషయం తెలుసుకున్న పట్టణ సిఐ వీరప్రసాద్, ఎస్ఐలు రమేష్,




వెంకటరాజాం పోలీస్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని రైతులను సమదాయించే ప్రయత్నం చేశారు. అధికారులు వచ్చి సీజ్ చేసిన డైరీని ప్రారంభించాలని డిమాండ్ చేయడంతో



కిలోమీటర్ మేర ట్రాఫిక్ జామ్ అయింది. సంబంధిత అధికారులు రావాలంటూ పాడి రైతులు ధర్నా నిర్వహిస్తున్నారు..

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లాడి రమేష్ ఆధ్వర్యంలో చందుర్తి మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



చందుర్తి ఫిబ్రవరి 20(నిజం న్యూస్): ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లాడి రమేష్ అన్నారు. గురువారం రోజున చందుర్తి మండల కేంద్రంలో చేపట్టిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు కేవలం భారతీయ జనతా పార్టీకి మాత్రమే ఉందని, నిరుద్యోగుల కోసం మరియు ఉపాధ్యాయుల కోసం పోరాడేది, పోరాడింది కేవలం బిజెపి మాత్రమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పోంచెట్టి రాకేష్, తిప్పని భూమేష్, సుద్దాల ప్రసాద్, మేడిశెట్టి శ్రీహరి, సిరికొండ తిరుపతి, కారుకూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో వాస్తు పండిట్ కి సన్మానం



చందుర్తి ఫిబ్రవరి 20(నిజం న్యూస్): చందుర్తి మండల కేంద్రం సనుగుల గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ సిద్ధోగం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్లన్న గుడికి, శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి ఆవరణలో వాస్తు ప్రకారంగా తీర్చిదిద్దిన వాస్తు పండిట్ కత్తి తిరుపతి గౌడ్ ను అలాగే ఆర్టిస్ట్ శ్రీనివాసులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు బొల్లిపల్లి నాగయ్య గౌడ్, గౌడ సంఘం నాయకులు ఎగోళం శ్రీనివాస్ గౌడ్, అనిల్ గౌడ్, జవ్వాజి నాగరాజుగౌడ్, నేరెళ్ల పరశురాములు, బొల్లిపల్లి మధు, చిరంజీవి, ప్రభాకర్, నరేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు

## బీరప్ప ఉత్సవాలలో పాల్గొన్న ఫ్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్



చందుర్తి ఫిబ్రవరి 20(నిజం న్యూస్): చందుర్తి మండలం కేంద్రం ఆశిరెడ్డి పల్లి గ్రామంలో బీరప్ప ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ ఉత్సవాలలో భాగంగా ఫ్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తుల కమలాకర్, తిప్పని నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రిని సత్కరించిన కూటమి నాయకులు



మచిలీపట్నం,ఫిబ్రవరి20, కృష్ణా జిల్లా బ్యూరో కేంద్ర బొగ్గు, గనుల శాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర దూబే ను కూటమి నాయకులు సత్కరించారు.కృష్ణా జిల్లా ప్రధాన కేంద్రం అయిన మచిలీపట్నంలో జరిగిన ఒక ప్రైవేటు కార్యక్రమానికి గురువారం దూబే విచ్చేసారు.ఈ సందర్భంగా కూటమి నాయకులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు.రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లురవీంద్ర,ఆర్.టీ.సి రాష్ట్ర చైర్మన్ కొనకళ్ళ నారాయణ,బిజెపి నాయకులు పంతం గజేంద్ర,టిడిపి నాయకులు బూరగడ్డ వేదవ్యాస్,ఎడ్లపాటి రఘునాథ బాబులు కేంద్ర మంత్రితో కొద్ది సేపు ముచ్చటించారు.ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితుల గురించి వివరించారు.రాష్ట్రానికి తనవంతు సహకారం అందిస్తానని ఈ సందర్భంగా మంత్రి దూబే తెలిపారు.అనంతరం కూటమి నాయకులు సహాయ మంత్రి నీ సత్కరించారు.ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ,బిజెపి,జనసేన నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి శ్రీ రజిని మేడంని కలిసిన కన్స్యూమర్ వెల్ఫేర్ సొసైటీ కమిటీ

**- వనపర్తి జిల్లా కన్స్యూమర్ వెల్ఫేర్ సొసైటీ కమిటీ**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 20 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా కన్స్యూమర్ వెల్ఫేర్ సొసైటీ కమిటి, నేడు ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం, సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జ్,లీగల్ అథారిటీ సెల్ సెక్రెటరీ శ్రీమతి శ్రీ రజిని మేడం గారిని నేడు మర్యాదపూర్వకంగా వనపర్తి జిల్లా కోర్టు చాంబర్లో కలవడం జరిగింది. మేడం గారు మాట్లాడుతూ ఇకనుండి అన్ని సోషల్ అవేర్ నెస్ ప్రోగ్రాములు మీరు కూడా భాగ్య స్వాములు కావాలి అని మేడం గారు చెప్పడం అదేవిధంగా ఆర్టిఐ, చట్టాలపై అవగాహన,కన్స్యూమర్,లీగల్ అవేర్నెస్,వంటి ప్రోగ్రామ్స్ చేయగలరని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ శ్రీనివాస్ సారు,కన్స్యూమర్ జిల్లా ప్రెసిడెంట్ బంకల రవీందర్, వైస్ ప్రెసిడెంట్ కొమ్ము వెంకటేష్,గౌరవ సభ్యులు ప్రతాపరెడ్డి పాల్గొనడం జరిగింది.

# రాయసముద్రం చెరువు పరిశీలన రికార్డులు పరిశీలించి లోకాయుక్తకు పూర్తి నివేదిక ఇస్తాం

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 20 (నిజం చెపుతాం)కొత్తకోట మండల పరిధిలోని రాయినిపేట చెరువు నీటి వల్ల తమ భూములు మునుగుతున్నాయని, మునిగిన తమ భూములకు ప్రభుత్వ నష్టపరిహారం చెల్లించాలంటూ చెరువు ఆయకట్టు రైతులు ఇదివరకు లోకాయుక్తలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో లోకయుక్త కు నివేదిక సమర్పించడం కొరకు జిల్లా కలెక్టర్ గురువారం నాడు అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ సూపరిండెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి చెరువు పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అక్కడికి వచ్చిన రాయిని పేట, వనపర్తి మండలంలోని కడుకుంట్ల గ్రామాల రైతులతో మాట్లాడి, పరిస్థితులను తెలుసుకున్నారు. చెరువు నీటి వల్ల మునుగుతున్న తమ భూముల సమస్య గురించి రైతులు కలెక్టర్ కు విన్నవించారు.



కలెక్టర్ మాట్లాడుతూ అన్ని రికార్డులు పరిశీలించిన అనంతరం లోకాయుక్తకు పూర్తి నివేదిక సమర్పించడం జరుగుతుందని తెలిపారు.ఇరిగేషన్ సూపరిండెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, వనపర్తి



తాసిల్దార్ రమేష్ రెడ్డి, కొత్తకోట తహసిల్దార్ శ్రీనివాసులు, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 20 (నిజం చెపుతాం)గురువారం కొత్తకోట మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను కలెక్టర్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు.పాఠశాలలో వంట సామాగ్రిని భద్రపరిచిన గదిని తనిఖీ చేసిన కలెక్టర్ రిజిస్టర్లను పరిశీలించారు. పాఠశాలలో తప్పకుండా మెస్ కమిటీ ఉండాలని, వంట సామాగ్రి స్టాక్ వచ్చినప్పుడు విద్యార్థుల మెస్ కమిటీ సమక్షంలోనే దించుకోవాలని సూచించారు. స్టాక్ దించుకున్నప్పుడు రిజిస్టర్ లో ఎంట్రీ చేయాలని చెప్పారు. విద్యార్థుల సమక్షంలోనే స్టాక్ ను దించుకోవాలని సూచించారు. మెస్ కమిటీ విద్యార్థులను పిలిచి స్టాక్ వచ్చినప్పుడు సంతకాలు చేస్తున్నారా లేదా అని అడిగారు. వంట సామాగ్రి కి సంబంధించిన వస్తువులు ఎక్స్పైరి డేట్ తప్పనిసరిగా చెక్ చేయాలని చెప్పారు.ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు భోజనం వడ్డించడానికి ముందు



సూపర్ వైజర్లు రుచి చూడాలని, ఆ తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని సూచించారు. ఒకవేళ ఆహారం రుచికరంగా లేకపోతే తిరిగి మళ్ళీ వండి విద్యార్థులకు వడ్డించాలని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని మాత్రమే అందించాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ ఆహారము, వసతి ఎలా ఉన్నాయని




ప్రశ్నించగా బాగానే ఉన్నాయని విద్యార్థులు బదులిచ్చారు. పదో తరగతి బోర్డు పరీక్షల్లో బాగా చదివి మంచి మార్కులు సాధించాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. సాంఘిక సంక్షేమ శాఖ అధికారి మల్లికార్జున్, తహసిల్దార్ వెంకటేష్, పాఠశాల ప్రిన్సిపాల్ మాధవి, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# అసలైన లబ్ధిదారుల నివాసం గుర్తించి నోటీసులు జారీ చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 20 (నిజం చెపుతాం)గురువారం సాయంత్రం కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, పంచాయతీ రాజ్ కార్యనిర్వహక ఇంజనీరు, గృహ నిర్మాణ శాఖ పి.డి, సంబంధిత తహశీల్దార్లతో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పై సమీక్ష నిర్వహించారు.ఇటీవల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించగా వాటిలో ఎవరైతే పట్టాలు పొందారో అట్టి లబ్ధిదారులు నివాసం ఉండటం లేదనే విషయం గుర్తించడం జరిగిందన్నారు. జిల్లాలో 1488 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు నిర్మించి 543 మందికి నిరుపేద కుటుంబాలుగా గుర్తించి లక్కీ డీప్ ద్వారా ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగింది. మరికొన్ని రోడ్డు విస్తీర్ణంలో ఇళ్ళు, దుకాణాలు కోల్పోయిన వారికి పట్టాలు ఇవ్వడం జరిగింది. కానీ ఇచ్చిన ఇళ్లలో



అసలు పట్టాదారులు నివాసం ఉండకుండా అద్దెకు ఇవ్వడం మరికొన్ని ఖాళీగా పడి ఉన్నట్లు తెలిసిందన్నారు. నిబంధనల ప్రకారం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు అద్దెకు గాని, లీజ్ కు లేదా అమ్ముకోడానికి వీలు లేదని, అందువల్ల డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పట్టాల జాబితా, ఇటీవల కుటుంబ సర్వే లో ఉన్న ఇంటి నెంబర్ల జాబితాను పరిశీలించి సంబంధిత తహశీల్దార్లు తమ వెంట ఇంజనీరింగ్, పోలీస్ సిబ్బందిని వెంట తీసుకొని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించాలని ఆదేశించారు. ఖాళీ ఉన్న వాటిని ప్రభుత్వ అధీనంలోకి తీసుకొని అద్దెకు ఉన్న వారికి ఫారం 2, అసలు పట్టాదారు కు ఫారం 1 ద్వారా నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. స్వాధీనం చేసుకున్న ఇళ్లను ఇందిరమ్మ ఇళ్ల కొరకు దరఖాస్తు చేసుకున్న అర్హులకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఎక్కడైతే 90 శాతానికి పైగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నివాసం ఉంటున్నారో ఎలాంటి కాలనికి అవసరమైన మౌలిక సదుపాయాలు ఎంకావాలో నివేదిక సిద్ధం చేసి ఇవ్వాలని సూచించారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, పంచాయతీ రాజ్ కార్యనిర్వహక ఇంజనీరు మల్లయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, పి.డి. హౌజింగ్, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# తల్లి భాషను కాపాడుకోవాలి

**- డి.రాములు, భాష పరిరక్షకులు**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 20 (నిజం చెపుతాం)"మాతృభాష తల్లిపాల వంటిది. పరభాష పోత పాల వంటిద"ని ప్రముఖ భాషావేత్త కొమ్మరాజు లక్ష్మణరావు అన్నారు. ఆ మాటలు మాతృభాష యొక్క గొప్పతనాన్ని మనం అర్థం చేసుకోవచ్చు. నీతి,నిజాయితీ, క్రమశిక్షణ,మంచి నడవడిక నేర్పేది మాతృభాష.అలాంటి తల్లి భాష అయినా మాతృభాష లేనిదే మానవజాతి వికాసము మనుగడ సాగించలేదు. అట్లాంటిది ఆ తల్లి భాష నేడు పరాయి భాష వంచన చేరి ఘోషిస్తుంది. దేశ విభజన తర్వాత బంగ్లాదేశ్ ను తూర్పు పాకిస్తాన్ గా పిలిచేవారు. వారి మాతృభాష బెంగాలు అయితే వారికి భాషకు తగిన గుర్తింపు రాలేదు. అందుకని వాళ్లు తమ భాషకు గుర్తింపు ఇవ్వాలని అక్కడి ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమించారు. ఆ ఉద్యమంలో విద్యార్థులు అధ్యాపకులు ఉపాధ్యాయులు మేధావులు యావత్ సమాజమంతా పాల్గొన్నది.ఆ ఉద్యమాన్ని అణిచివేసేందుకు పాక్ ప్రభుత్వము అందరినీ జైలో వేసింది.ఫిబ్రవరి 21 నాడు పోలీసులతో కాల్పులు జరిపించింది. రక్తం ఏరులై పారింది మాతృభాష పరిరక్షణ కోసం నలుగురువిద్యార్థులు ప్రాణ త్యాగం చేశారు. దాంతో చిట్టచివరికి దిగి వచ్చిన ప్రభుత్వం పాక్ ప్రభుత్వం బెంగాల్,ఉర్దూ భాషలను అధికార భాషలుగా చేసింది. 1953 నుంచి బంగ్లాదేశ్ ప్రభుత్వం ఫిబ్రవరి 21ని మృత వీరుల దినోత్సవం గా జరుపుకుంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో మాతృభాషలు అంతరించే స్థితిలో ఉన్నాయి.ఆంగ్లం అనే రోడ్డు రోలర్ కిందపడి మాతృభాషలెన్నో నలిగి కనుమరుగైపోయాయని ఇటీవల యునెస్కో సర్వే తెలిపింది. అంతరించిపోతున్న భాషలలో తెలుగు భాష ఉండటం బాధాకరము. ఒక భాషను మాట్లాడే జనాభాలో 30% మంది ఆ భాషను చదవకుండా మాతృ భాషకు దూరమైతే ఆ భాష కాలక్రమంగా మృత భాషగా మారుతుందని తెలుగు భాషకు ఆ పరిస్థితి రాబోతుందని ప్రకటించింది. ఇది యావత్తు తెలుగు భాష అభిమానులను, సాహితివేతలను కలవర పెట్టే విషయం. మనదేశంలో 40కి పైగా భాషలు మాండలి కాలు ఇదే ప్రమాదాన్ని ఎదుర్కోబోతున్నాయి ఆంధ్రప్రదేశ్కు చెందిన గదాబా,నైకీ అనే గిరిజన తెగల భాషలు ఈ ప్రమాదం ఎదుర్కొంటున్నాయి. పదివేల మంది కంటే తక్కువగా మాట్లాడే భాషలు క్రమంగా కాలగర్భంలో కలిసిపోతాయని భాషా పరిశోధకులు చెబుతున్నారు. మాతృభాషలో విద్య బోధిస్తే మానసిక వికాసానికి సంపూర్ణ మూర్తిమత్వానికి దోహదం చేస్తుంది. అందుకే మాతృభాషను కాపాడుకోవాలి.ఏ భాషలో విద్య బోధన జరగదో ఆ భాష 40 సంవత్సరాలకు నశించిపోతుందని యునెస్కో అధ్యయనములో తేలింది. ప్రపంచీకరణ వల్ల ప్రపంచమంతా మనకు దగ్గరవుతుంటే మన భాష మాత్రం మనకు దూరం అవుతోంది. అమ్మ భాష అంటే అందరికీ ఇష్టం.మరి ఎందుకని తెలుగు భాష మనగడ గూర్చి కలవర పడుతున్నాం?ఎందువల్ల తరబడి చర్చలు జరుపుతున్నాం?ఎందుకంటే తెలుగు అంటే నవతరానికి, యువతరానికి చులకనా. అర్జన కోసము ఆంగ్ల భాషకి తల్లిదండ్రుల మద్దతు. మరోవైపు ప్రభుత్వాల పట్టింపు లేని తనము. ఇలా అడుగడుగునా అమ్మ భాషకు అగచాట్లు. సుభాషలో విద్య ఉంటే మనకు స్వరాజ్యం ఎప్పుడో వచ్చేది అన్నారు గాంధీజీ. నేటి ప్రజాస్వామ్యంలో పాలన ప్రజల భాషలో జరగాలి లేకపోతే పాలకుల భాష ఒకటి బాధితుల భాష మరొకటి అయితే పరిపాలన అడవిని కాచిన వెన్నెలే అవుతుంది.



**డి.రాములు,భాష పరిరక్షకులు**

# సమర్థవంతమైన పోలీసు వ్యవస్థలో పనిచేస్తున్నాం

## ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలి

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 20 (నిజం చెపుతాం)ఇసుక అక్రమ రవాణపై కఠినంగా వ్యవహరించాలి.న్యాయం వైపు పనిచేస్తూ బాధితులకు అండగా నిలిచి న్యాయం చేయడం ద్వారా ప్రజలలో పోలీసుశాఖ పట్ల మరింత నమ్మకం, గౌరవం పెంపొందించేలా పనిచేయాలని జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపిఎస్ అన్నారు గురువారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ భవనంలో జిల్లాలోని డిఎస్పీలు, సీఐలు,అన్ని పోలీస్టేషన్ల ఎస్సైలతో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ నెలవారి నేరసమీక్ష సమావేశం నిర్వహించి పెండింగ్ కేసుల గురించి తెలుసుకొని క్షేత్రస్థాయిలో వారికి ఎదురవుతున్న సమస్యలను కూలంకషంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి పలువిలువైన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. డిఎస్పీ, సీఐలు తప్పకుండా తమ పరిధిలో ఉన్న స్టేషన్లను సందర్శించి, వారి పనితీరు సమీక్షించాలని , తమ స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకుని వాటి ప్రకారం నేర నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. పోలీస్టేషన్ పరిధిలో ఇరవై నాలుగు గంటల పెట్రోలింగ్ గస్తీ ఉండాలని అన్నారు.రోజువారీ పెట్రోలింగ్ ను మరింత సమర్ధవంతంగా నిర్వహించాలని, వీలైనంత తక్కువ సమయంలో బాధితుల వద్దకు చేరుకోవాలని సూచించారు. నేరస్తులను పట్టుకోవటంలో, నేరపరిశోధనలో, సాంకేతిక ఆధారాలను మరియు సీసీటీవీ కెమెరాలను ఉపయోగించుకోవాలని అధికారులకు సూచించారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠాలను వెంటాడి పట్టుకోవాలని, పాత నేరస్తుల కదలికల మీద నిఘా వేసి ఉంచాలని, వారు మళ్ళీ నేరాలకు పాల్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీసులు తమ విధి నిర్వహణలో పారదర్శకంగా, నిజాయితీగా,జవాబుదారీతనంతో ఉండాలని పేర్కొన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకోవటానికి ప్రజలతో మమేకమై పని చేయాలని, విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, ఫుట్ పెట్రోలింగ్ ను మరింత ముమ్మరంగా చేయాలని సూచించారు. నూతన నేర న్యాయ చట్టాల గురించి అధికారులు, సిబ్బంది సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలని, చట్టపరిధిలోనే పని చేయాలని, దర్యాప్తు నిబంధనలకు అనుగుణంగా నేర పరిశోధన జరగాలని, గరిష్ట శిక్షా రేటు సాధించేలా కృషి చేయాలని సూచించారు.మహిళా సంరక్షణ కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, షీ టీమ్స్ బృందాలను మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. గంజాయి సరఫరా మరియు వినియోగం మీద ఉక్కుపాదం మోపాలని, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రజలలో సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించేలా పలు కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు అధికారులందరూ సమర్థవంతంగా పనిచేయాలని ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే విధంగా ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలియజేసారు.ఈ నేర సమీక్షా సమావేశంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరావు, కొత్తకోట సిఐ, రాంబాబు, ఆత్మకూర్ సిఐ, శివకుమార్ , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, నరేష్, డిసిఆర్బి ఎస్సై, తిరుపతిరెడ్డి , జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలి

**- బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 20 (నిజం చెపుతాం)అనేక అవినీతి అక్రమాలకు పాల్పడటమే కాకుండా ప్రభుత్వ నిధులను కాజేసిన వనపర్తి జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి బీరం సుబ్బారెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ డిమాండ్ చేశారు.ఈమేరకు గురువారం వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ని కలిసి ఆధారాలతో సహా ఫిర్యాదు చేశారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ బీసీ కార్పోరేషన్ కమిషనర్ అప్రూవల్ లేకుండా దాదాపు 16 లక్షల రూపాయలు తన డ్రైవర్, అటెండర్ల పేరు మీద చెక్కు రాసి డ్రా చేశారని, దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు.బీసీ కార్పోరేషన్లో జమ అయిన నిధులు రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న బీసీలకు ఇవ్వాలని, ఏదైనా ఖర్చు చేయాలంటే తప్పనిసరిగా కమిషనర్ అనుమతి ఉండాలని నిబంధనలు ఉన్నప్పటికి అవేమీ పట్టించుకోకుండా తన స్వంతానికి వాడుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆతనిపై అనేక ఆరోపణలు వచ్చినా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తూ వచ్చారని, దీంతో ఆదికారి ఆగడాలు మరీ ఎక్కువయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు.నాగర్ కర్నూల్ జిల్లాలో పనిచేస్తున్నప్పుడు హాస్టల్ విద్యార్థులకు అన్యాయం చేశాడని ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారని,ఈ కేసు పెండింగ్లో ఉండగా వనపర్తి జిల్లాకు అసిస్టెంట్ జిల్లా అధికారిగా బదిలీ చేయడమే కాకుండా ఇంచార్జి బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారిగా మరియు ట్రైబల్ వెల్ఫేర్ ఇంచార్జ్ జిల్లా అధికారిగా నియమించడం జరిగిందన్నారు. అంతేకాకుండా డబ్బులు తీసుకుని దాదాపు ఆరుగురుకి అవుట్ సోర్సింగ్ ద్వారా ఉద్యోగాలు కల్పించాడని ఆరోపణలు ఉన్నాయన్నారు.హాస్టళ్లలో పనిచేసే ఐదుగురు ఉద్యోగులను తన స్వంత అవసరాలకు ఉపయోగించుకోవడమే గాక, ఒకరి బదులు మరొకరిని డ్యూటి చేయిస్తున్నాడన్నారు.విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చే మెస్ బిల్లులో ప్రతి విద్యార్థి నుంచి ప్రతినెల 50 రూపాయలు ఇవ్వాలని హాస్టల్ వార్డెన్లను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాడని తమ దృష్టికి వచ్చిందన్నారు. విద్యార్థుల కడుపు కొట్టే అధికారులను ఉపేక్షించేది లేదని, జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే అతనిని సస్పెండ్ చేయాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి జిల్లా అధ్యక్షులు వనం తిరుపతయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, ఆర్టీఐ విభాగం అధ్యక్షులు గుర్రం రాఘవేందర్ కొత్తకోట మండల అధ్యక్షులు అంజన్న యాదవ్, ఆత్మకూర్ మండల ప్రధాన కార్యదర్శి అక్కల మల్లేష్ గౌడ్,దేవర శివ, చెలిమిల్ల రామన్ గౌడ్, కిరణ్, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

# పార్కు స్థలాన్ని కాపాడండి



ఆదోని ఫిబ్రవరి 20 (నిజం న్యూస్ రిపోర్టర్ శంకర్) జిమ్ రోడ్ లో ఉన్నటువంటి ఎల్.ఐ.జి. కాలనీ చిన్న పార్కు స్థలాన్ని కబ్జా నుండి కాపాడాలని మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి తరపున నూర్ అహ్మద్ డిమాండ్ చేశారు ఆదోని మునిసిపల్ కమిషనర్ కు మరియు అనంతపురం రీజినల్ జాయింట్ డైరెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని. సదరు పార్కు ఆదిత్య నర్సింగ్ హోం పక్కన ఉన్నది. దానికి ఎదురుగా ఉన్న పార్క్ ను కూడా గతంలో మేము ఫిర్యాదు చేసి కాపాడడం జరిగింది. పార్కు స్థలంలో నిర్మాణాలు జరుగుతున్నా సచివాలయం ప్లానింగ్ సెక్రటరీలు, టిపివో, ఏసిపి లు ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదని. పట్టణ ప్రణాళిక ఉద్యోగులు తమ వృత్తికి న్యాయం చేస్తూ అప్పుడప్పుడు వీధులలో, రోడ్లపై సంచరిస్తూ కబ్జాలను, అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని ఎంహెచ్పీఎస్ తరపున డిమాండ్ చేస్తున్నామని. మునిసిపల్ కమీషనర్ ఈ పార్కును సర్వే చేసి స్వాధీనం చేసుకుని చుట్టూ ప్రహరీ గోడగట్టి పరిరక్షించాలని,పిల్లలు ఆడుకోవడానికి పెద్దలు విశ్రాంతికి వచ్చే విధంగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు

# రహదారులను ఇష్టంవచ్చినట్లు మూసేస్తున్నారు

**- పట్టించుకోని కార్పొరేషన్ అధికారులు**
**- ఇబ్బంది పడుతున్న ప్రజలు.**

మచిలీపట్నం,ఫిబ్రవరి 20, కృష్ణా జిల్లా బ్యూరో అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారుతోంది.ప్రజలు ఇబ్బందులు పడుతున్నా కార్పొరేషన్ అధికారులు స్పందన కనపడటం లేదు.కొన్ని సమస్యలు సామాజిక పరంగా తలెత్తినప్పుడు దానిని అధికారులు గుర్తించి సరైన చర్యలు చేపట్టాలి.లేనిపక్షంలో ప్రజలు ఇబ్బందులు పడాల్సిందే.కృష్ణా జిల్లా ప్రధాన కేంద్ర మైన మచిలీపట్నంలో గత కొంతకాలంగా ఒక సామాజిక సమస్య ఏర్పడుతోంది.అదేమిటంటే పట్టణంలో రహదారులను మూసివేస్తూ కార్యక్రమాలను నిర్వహించుకోవడం.ఇది చూడటానికి చిన్న విషయంగా కనిపించినా కూడా ప్రజలకు పెద్ద తలనొప్పిగా క్రమేణా మారుతోంది.ఇటీవల కాలంలో కొంతమంది ప్రజానీకం తమ గృహాల్లో శుభ,అశుభ కార్యక్రమాలకు తరుచుగా రహదారులను ఆక్రమించుకొని ఉపయోగించు కుంటున్నారు.దీని కారణంగా ఆయా రహదారుల వెంబడి ప్రయాణించే ప్రజలు పలు ఇక్కట్లు పడుతున్నారు.కొంత కాలం క్రితం వరకు అక్కడక్కడ ఇటువంటి సంఘటనలు కనిపించేవి.ఐతే ప్రస్తుతం పట్టణంలో ఎక్కడో ఒక చోట తరుచుగానే కనపడుతున్నాయి.చిన్న చిన్న సందుల్లో రోడ్లను ఆక్రమించుకొని కార్యక్రమాలను నిర్వహించుకునే వారు.ఐతే ప్రస్తుతం ప్రధాన రహదారులను సైతం మూసివేస్తు తమ కార్య క్రమాలు చేపడుతున్నారు.గంటలకొద్దీ ఈ విధంగా అటువైపుగా వచ్చే వాహన చోదకులు,పాదచారులు చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోంది.ఇదేమిటని ప్రశ్నిస్తే కార్యక్రమాలు నిర్వహించుకునేవారు చాలా దురుసుగా ప్రవర్తిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు.సత్రాలలో,మండపాలలో చేసుకోవాల్సిన కార్యక్రమాలను రహదారులను మూసివేసి చేసుకోవటం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.కనీసం నడిచి వెళ్ళటానికి కూడా వీలు లేకుండా అడ్డగోలుగా రోడ్లపై టెంట్లు వేసుకొని తమ పనులు కొనసాగించు కుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రజల ఆగ్రహంలో ఎటువంటి తప్పులేదు.ప్రతిరోజూ పారిశుధ్యం పర్యవేక్షించే కార్పొరేషన్ సిబ్బందికి ఇవి కనపడక పోవటం వింతగా ఉంది.రోడ్లపై చెత్త వేస్తే ప్రశ్నించే అధికారులు రోడ్లను మూసేస్తుంటే వారిని ఏమిటని నిలదీయక పోవటం శోచనీయం. ప్రధాన రహదారులపై జనసంచారం ఎక్కువగానే వుంటుంది.ఇటువంటి చోట్ల రోడ్లను ఆక్రమించుకొని కార్యక్రమాలను నిర్వహించుకుంటుంటే కార్పొరేషన్ సిబ్బంది నిద్రపోతున్నారా అని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ విధంగా చేసే వారిపై చర్యలు తీసుకుంటే మరొకరు ఈ విధంగా చేసే అవకాశం వుండదు.కొంతమంది తమ స్వార్థం కోసం చేస్తున్న పనులకు పట్టణ ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తోంది.ఈ విషయంలో బందరు కార్పొరేషన్ అధికారులు సత్వరమే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# గాదె మధుసూదన్ రెడ్డినిమర్యాదపూర్వకంగా కలిసిన కొక్కిలి గడ్డ చెంచయ్య



బాపట్ల (నిజం చెపుతాం)వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పర్చూరు నియోజకవర్గ ఇన్చార్జ్ గాదె మధుసూదన్ రెడ్డిని బాపట్ల జిల్లా వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు కొక్కిలిగడ్డ చెంచయ్య మర్యాద పూర్వకంగా కలసి ,జిల్లా యువజన విభాగ,మండల యువజన విభాగకమిటీల నియామకం నిమిత్తం మాట్లాడటం జరిగింది ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ,జగన్ నాయకత్వంలో పార్టీని ముందుకు తీసుకువెళ్ల దమని జగన్ మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని ,ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని, ప్రతి విషయంలో తప్పక సహకారం ఉంటుందని తెలియజేశారు

# యూనివర్సిటీ వీసీ కి విద్యాస్ఫూర్తి

## పురస్కారం అందజేసిన మోడరన్ అధినేత లయన్ జి. వి. రావు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)ఫిబ్రవరి 20..నిజం చెపుతాం న్యూస్.. ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ గా భాద్యతలు స్వీకరించిన డాక్టర్ ఎస్. ప్రసన్న శ్రీ ని మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు గురువారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ కి మోడరన్ ఫౌండేషన్ తరపున విద్యాస్ఫూర్తి పురస్కారం అందజేసారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రసన్న శ్రీ మాట్లాడుతూ.... మోడరన్ విద్యాసంస్థల ద్వారా లయన్ జి. వి రావు గ్రామీణ విద్యార్థులకు మెరుగైన విద్యను ఉన్నత ప్రమాణాలతో అందజేయడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మోడరన్ విద్యాసంస్థలతో తనకు గల అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.అనంతరం మోడరన్ అధినేత లయన్ జి. వి. రావు మాట్లాడుతూ..... వైస్ ఛాన్సలర్ గా ప్రసన్న శ్రీ నియామకం విద్యారంగానికి గొప్ప స్ఫూర్తి అని కొనియాడారు. భవిష్యత్తులో ప్రసన్న శ్రీ మరిన్ని ఉన్నతమైన పదవులు అధిరోహించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.



# ప్రజల మనిషి బాపట్ల మున్సిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి



బాపట్ల (నిజంచెపుతాం)బాపట్ల నియోజకవర్గం, బాపట్ల పట్టణములో బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డుల ఈరోజు తెల్లవారుజామునుండి మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి పర్యటించారు. చీలు రోడ్డు నందు పారిశుధ్య కార్మికుల హాజరుపట్టీ తనిఖీ చేసారు, పారిశుధ్య కార్మికులతో నేరుగమాట్లాడుతూ గృహ యజమానుల వద్ద నుండి సేకరించే చెత్తను తడి చెత్త,పొడి చెత్త మరియు హానికర వ్యర్థాలుగా వేరు చేసిన తర్వాత మాత్రమే తీసుకోవాలన్నారు. రోడ్లను ప్రతిరోజు శుభ్రపరచాలన్నారు, డ్రైనేజీ పూడిక తీత పనులు చేయాలన్నారు. అలాగే నీటి సరఫరా విషయమై పటేల్ నగర్ ప్రజలను నేరుగ అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం తూఫాన్ నగర్ , మహాలక్ష్మి చెట్టు ప్రాంతాలను ఇంజనీరింగ్ సిబ్బంది తో కలిసి పరిశీలించి నీటి సరఫరా విషయమై పలు సూచనలు చేశారు. ఇంజనీరింగ్ సిబ్బందితో మాట్లాడుతూ దిగువ ప్రాంతాలకు ప్రతిరోజు టాంకర్ల ద్వారా నీటి సరఫరా తప్పక చేయాలన్నారు. అనంతరం సూర్యలంక రోడ్ లోని అన్న క్యాంటీన్ ను పరిశీలించారు. స్వయంగా ఆహారాన్ని తిని రుచి నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అక్కడ ఉన్న సిబ్బందితో మాట్లాడటం జరిగింది

# బిజెపిలోనే కార్యకర్తలకు న్యాయం జరుగుతుంది



మచిలీపట్నం,ఫిబ్రవరి20 ,కృష్ణా జిల్లా బ్యూరో. భారత దేశంలో ఏ రాజకీయ పార్టీలలో జరగని విధంగా భారతీయ జనతాపార్టీ లో మాత్రమే సామాన్యమైన కార్య కర్తకు న్యాయం జరుగుతుందని బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ ఘంటా సతీష్ కుమార్ నాయుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సామాన్య కార్యకర్త కూడా ముఖ్యమంత్రి కాగల అవకాశం భారతీయ జనతాపార్టీ లో ఉందని అన్నారు.అందుకు రేఖా గుప్తా ఉదాహరణ అని చెప్పారు.ఇటీవల జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధించిందని, ముఖ్యమంత్రి గా రేఖా గుప్తాను ప్రధాని మోడీ ఎంపిక చేయటం హర్ష నీ తెలిపారు.ఆమెకు ఎటువంటి రాజకీయ నేపథ్యం లేదనీ,కేవలం సామాన్య కార్యకర్తగా పార్టీలో జేరి,అంచ లంచెలుగా పార్టీలో ఎదుగుతూ నేడు ముఖ్యమంత్రి స్థానానికి చేరుకున్నారని అభినందించారు.మొదటి సారిగా అసెంబ్లీ ఎన్నికల్లో నిలబడటమే కాకుండా,భారీ మెజారిటీతో విజయం సాధించారని ప్రశంసించారు.పార్టీలో కేవలం ప్రతిభకు,నిభద్దతకు,నిజాయతీ,కష్టపడే తత్వానికి మాత్రమే గుర్తింపు వుంటుందని స్పష్టం చేశారు. ఢిల్లీ ముఖ్యమంత్రి ని నియమించే విషయంలో బిజెపి కాలయాపన చేస్తోందని కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించటం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆ పార్టీలో కుటుంబ వారసత్వానికి మాత్రమే గుర్తింపు వుంటుందని ఎద్దేవా చేశారు.బిజెపి కార్యకర్తల పార్టీ అని అన్నారు.ఢిల్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్న రేఖా గుప్తాకు శుభాకాంక్షలు తెలిపారు.

# శనివారం బలభద్రపురంలో ఉచిత క్యాన్సర్ మెడికల్ క్యాంపు




TRINITY HOSPITALS

1/2

TRINITY HOSPITALS

నిజం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి ఫిబ్రవరి 20 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురగ్రామం మరియు పరిసర ప్రాంతాలలో ఎక్కువగా క్యాన్సర్ మహమ్మారి బారిన పడ్డవారు చాలామంది ఉన్నారు.ఈ విషయమై గ్రామ పెద్దలు,నాయకులు, యువత సహకారంతో కాకినాడ " ట్రినిటీ మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో నల్లమిల్లి బుచ్చిరెడ్డి పర్యవేక్షణలో బలభద్రపురం దేవిసెంటర్,మిల్లు సోమిరెడ్డి కాంప్లెక్స్ వద్ద,రవీంద్ర భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఉచిత క్యాన్సర్ మెడికల్ క్యాంపు ఫిబ్రవరి 22 శనివారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1వరకు నిర్వహించడం జరుగుతుంది.ఈ క్యాంప్ నందు.డాక్టర్స్ రోగులను పరీక్షించి క్యాన్సర్ కి సంబందించిన,అవసరమైన అన్ని పరీక్షలు ఉచితంగా చేసి మందులు మరియు సూచనలు ఇవ్వడం జరుగుతుంది ఈ సదా అవకాశాన్ని బలభద్రపురం మరియు పరిసర ప్రాంత ప్రజలందరూ తప్పకుండా సద్వినియోగం చేసుకుని అన్ని రకాల పరీక్షలు ఉచితంగా చేయించుకుని మీఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని ఈ క్యాంపు గురించి వివరాల కోసం 9949112717 కాల్ చేసి తెలుసుకోవచ్చని బిక్కవోలు మండలం వర్కింగ్ జర్నలిస్ట్ అధ్యక్షులు,సీనియర్ జర్నలిస్ట్ ఎం అశోక్ తెలియజేశారు

# ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్-2025 ఐదవరోజు మ్యాచ్ లు విజేతల వివరాలు

కాకినాడ, ఫిబ్రవరి 20 (నిజం ప్రతినిధి): కాకినాడ పట్టణం జిల్లా క్రీడామైదానంలో జరుగుతున్న ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్-2025 వివిధ రాష్ట్రాల మహిళలు, పురుషుల జట్లు మొత్తం 08 మ్యాచులు జరిగాయి. ఐదో రోజు జరిగిన హాకీ పోటీలకు ఏఆర్ అదనపు ఎస్పీ శ్రీనివాసు, ఇన్విరాన్మెంట్, హైడ్రాలజీ శాస్త్రవేత్త డా.వైఆర్.సత్యాజీ రావుతదితరులు ముఖ్య అతిథులుగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. చతీస్గడ్ సెక్రటేరియట్ - రాజాస్థాన్ సెక్రటేరియట్ జట్ల మధ్య జరిగిన మ్యాచులో చతీస్గడ్ సెక్రటేరియట్ 7-1 తేడాతో రాజాస్థాన్ సెక్రటేరియట్ జట్టు పైన విజయం సాధించింది.ఆర్ఎస్బీ భువనేశ్వర్ - ఆర్ఎస్బీ ఉత్తరాఖండ్ జట్ల మధ్య జరిగిన మ్యాచులో ఆర్ఎస్బీ ఉత్తరాఖండ్ 5-0 తేడాతో జట్టు ఆర్ఎస్బీ భువనేశ్వర్ జట్టు పైన విజయం సాధించింది.ఆర్ఎస్బీ చండీఘర్ - ఆర్ఎస్బీ బెంగళూరు జట్ల మధ్య జరిగిన మ్యాచులో ఆర్ఎస్బీ బెంగళూరు 4-1 తేడాతో ఆర్ఎస్బీ చండీఘర్ పైన విజయం సాధించింది.తెలంగాణ సెక్రటేరియట్ - గోవా సెక్రటేరియట్ జట్ల మధ్య జరిగిన మ్యాచులో తెలంగాణ సెక్రటేరియట్ 21-0 తేడాతో గోవా సెక్రటేరియట్ పైన విజయం



సాధించింది.సెంట్రల్ సెక్రటేరియట్ - ఆర్ఎస్బీ అహ్మదాబాద్ జట్ల మధ్య జరిగిన మ్యాచులో సెంట్రల్ సెక్రటేరియట్ 3-0 తేడాతో ఆర్ఎస్బీ అహ్మదాబాద్ పైన విజయం సాధించింది.సెంట్రల్ సెక్రటేరియట్ - రాజస్థాన్ సెక్రటేరియట్ మహిళల జట్ల మధ్య జరిగిన మ్యాచులో సెంట్రల్ సెక్రటేరియట్ 5-0 తేడాతో రాజస్థాన్ సెక్రటేరియట్ పైన విజయం సాధించింది.చతిస్గడ్ సెక్రటేరియట్ - కేరళ



సెక్రటేరియట్ మహిళల జట్ల మధ్య జరిగిన మ్యాచులో చతిస్గడ్ సెక్రటేరియట్ 13-0 తేడాతో కేరళ సెక్రటేరియట్ జట్టు పైన విజయం సాధించింది.ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ - మధ్యప్రదేశ్ సెక్రటేరియట్ మహిళల జట్ల మధ్య జరిగిన మ్యాచులో ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ 18-0 మధ్యప్రదేశ్ సెక్రటేరియట్ జట్టు పైన విజయం సాధించింది.

# రైతుల కోసమంటూ జగన్ కొత్త డ్రామా

**- ఐదేళ్ల పాలనలో 14 మంది రైతుల ఆత్మహత్య**

**- జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి**

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి: 20చిలకలూరిపేట:అధికారంలో ఉన్న ఐదేళ్ల పాటు జగన్ రైతు సమస్యలను గాలికి వదిలివేసి, మిర్చి రైతుల కోసం ఉద్యమాలు అంటూ మొసలి కన్నీరు కారుస్తున్నారని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ జగన్ ఐదేళ్ల పాలనలో 14 వేల మంది రైతులు ఆత్మహత్యకు పాల్పడ్డారని, రైతుల గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదన్నారు.జగన్‌కు వ్యవస్థలపై గౌరవం లేదు..జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు న్యాయ, పోలీస్, ప్రభుత్వ వ్యవస్థలపై ఏమాత్రం గౌరవం ఉండేది కాదని, అధికారం కోల్పోయినా జగన్ తీరు మారలేదని బాలాజి పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కారణంగా కృష్ణా, గుంటూరు జిల్లాలలో ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉందని, జగన్ గుంటూరు మిర్చీ యార్డు పర్యటనకి అనుమతి లేదని రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టంగా చెప్పినా, పోలీస్ శాఖ కూడా అనుమతి నిరాకరించినా .. జగన్ వేలాది మంది కార్యకర్తలను వెంటబెట్టుకొని బలప్రదర్శన చేశారని, రైతులను, సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులపై ప్రేమ ఉన్నట్టు జగన్ మాట్లాడుతున్నారన్నారని. రైతు భరోసా నిధులు కూడా ఇవ్వకుండా గత ప్రభుత్వంలో జగన్ మోసం చేశారన్నారు. కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకునేది కూటమి ప్రభుత్వమని వెల్లడించారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం లేదా కూటమి ప్రభుత్వ వైఫ్యల్యాలపై జగన్ తప్పకుండా పోరాడవచ్చు. కానీ ఆ పేరుతో చట్టాలను ధిక్కరిస్తూ, పోలీసుల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తూ, శాంతి భద్రతల సమస్య సృష్టించడానికి ప్రయత్నించారని, గంటల సేపు మిర్చియార్డుతో పాటు, పరిసరప్రాంతాల్లో కార్యకలాపాలు స్థంబింపచేశారని




పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన జగన్‌ను, ఆయన అనుచరులపై ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

# ప్రజల భవిష్యత్, రాష్ట్ర ప్రగతి పునర్నిర్మాణ బాధ్యతను చంద్రబాబు తన భుజస్కంధాలపై వేసుకున్నారు

**- మాజీమంత్రి ప్రత్తిపాటి**

**- ఆయన కష్టానికి తగిన చేయూతగా, కూటమి అభ్యర్థి ఆలపాటికి భారీ మెజారిటీ కట్టబెట్టడమే మనందరి బాధ్యత.**

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి:20పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ సమయం దగ్గర పడటంతో మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కూటమిఅభ్యర్థి ఆలపాటికి మద్దతుగా ఉధృతంగా ప్రచారం చేస్తున్నారు. గురువారం ఆయన పట్టణంలోని పలు ప్రైవేట్ విద్యాసంస్థల ఉపాధ్యాయులు.. ఇతర సిబ్బందిని కలిసి కూటమి ప్రభుత్వ 8 నెలల పాలనా విజయాలు వివరించి వారి ఓట్లు అడిగారు. కూటమి ప్రభుత్వ సుపరిపాలన రాష్ట్రానికి, ప్రజలకు ఎంతో అవసరమని, గత పాలకుల విచ్చలవిడితనం.. విధ్వంసపాలనతో అంధకారంగా మారిన ప్రజల భవిష్యత్ ను, రాష్ట్ర ప్రగతిని పునర్మించే బాధ్యతను చంద్రబాబు తన భుజస్కందాలపై వేసుకున్నాడని ప్రత్తిపాటి తెలిపారు. అటువంటి వ్యక్తి కష్టం, శ్రమకు తగిన చేయూత అందించడం రాష్ట్ర పౌరులుగా మన బాధ్యతని మాజీమంత్రి అభిప్రాయపడ్డారు. కూటమి అభ్యర్థి ఆలపాటికి భారీ మెజారిటీ కట్టబెట్టి ఆ భాద్యతను నెరవేర్చుకోవాలని ఆయన సూచించారు. ఇల్లు అయినా, రాష్ట్రమైనా సరైన వ్యక్తి చేతిలో ఉంటేనే బాగుపడుతుందనే సత్యం ప్రజలకు తెలియంది కాదన్నారు. %బ్రూ=ఖవీ% స్కూల్, సాయి వికాస్, భాష్యం, మోడ్రన్ పబ్లిక్ స్కూల్ మరియు నారాయణ స్కూళ్లకు వెళ్లిన ప్రత్తిపాటి, కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు భారీ విజయం కట్టబెట్టాలని పట్టభద్రుల్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు చైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి, జనసేనా ఇంచార్జి తోట రాజా రమేష్, బీజేపీ నాయకులు జయరామిరెడ్డి, టీడీపీ నాయకులు షేక్ టీడీపీ కరిముల్లా, నెల్లూరి



సదాశివరావు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పఠాన్ సమద్ ఖాన్, మద్దుమాల రవి, నరసింహారావు మాస్టర్, టీడీపీ, జనసేనా, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత వ్యతిరేకి జగన్ నా ఎస్సీ నా బీసీలు అంటూ మోసం చేస్తున్న జగన్

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి: 20 జగన్మోహన్ రెడ్డి పై నిప్పులు చెరిగిన తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్,నిన్న గన్నవరం పర్యటనలో భాగంగా జగన్మోహన్ రెడ్డి తన అగ్రకుల అహంకారాన్ని చాటుకున్నారు. గన్నవరం తెలుగుదేశం పార్టీ ఆఫీస్ పై దాడి చేసిన ఘటన ఘటనలో వల్లభనేని వంశీ నిందితుడు ఫిర్యాదు చేసిన సత్య వర్ధన్ అనే దళిత యువకుడిని కిడ్నాప్ చేసి బెదిరించిన కేసులో వంశీ ప్రధాన నిందితుడు.జగన్ నా ఎస్సీ నా బీసీలు అంటూ కిడ్నాప్ చేసిన వంశీని పరామర్శించడానికి వెళ్ళటం సిగ్గుచేటు. గతంలో ఎమ్మెల్సీ అనంతబాబు దళితుడిని చంపి డోర్ డెలివరీ చేశారు. ఆ గతంలో కూడా దళిత వ్యతిరేకి జగన్ ఎమ్మెల్సీ అనంత బాబును సస్పెండ్ చేయకపోగా పార్టీ నుండి అనంత బాబుకు అండగా చనిపోయిన దళిత కుటుంబాన్ని కనీసం జగన్ ఓదార్చిన పాపాన పోలేదు. మొన్న జరిగిన ఎన్నికల్లో



చిత్తుగా ఓడించిన జగన్మోహన్ రెడ్డికి బుద్ధి రాలేదు. మేక ఉన్న పులిలాగా దళితుల మీద కపట ప్రేమ చూపిస్తున్న జగన్ని దళితులు ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని తెలుగుదేశం ఎస్సీ సెల్ తీవ్రంగా ఖండించింది.

# ఎల్లంపేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులు అయినా వేళ

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ ఫిబ్రవరి 20 నిజం న్యూస్మరిపెడ మండలం ఎంపీపీస్ ఎల్లంపేట ప్రాథమిక పాఠశాలలో గురువారం రోజున స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులే ఉపాధ్యాయులు అయి తమ తోటి పిల్లలకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోతు. వెంకన్న, బి .విజయ్ కిరణ్, యం.లలిత,యం.శోభ , పి.ప్రసాద్,డి.లలిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సారలమ్మ పగడిద్దరాజుల పండుగను ఘనంగా జరుపుకున్న ఆదివాసులు



గూడూరు ప్రతినిధి ఫిబ్రవరి 20 నిజం చెబుతాం గూడూరు మండలం జగన్నాయకులగూడెం లో సారలమ్మ పగిడిద్దరాజుల పండుగను గ్రామస్తుల సమక్షంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది. వన దేవతలను తీసుకువస్తున్న వడ్డెలు పూజార పూజారులు గ్రామ పెద్దలు ఆదివాసి ముద్దుబిడ్డ సోలం సాగర్ మరియు దొర పటేల్, పెనక దేవేందర్,తాటి శ్రీను, కోరం రమేష్, పెనక వెంకటేశ్వర్లు, మోతి లక్ష్మయ్య, తినక నాగయ్య, పగటిదరాజు మరియు తదితరులు పాల్గొన్నారు

## దహన సంస్కారాలకు 33500 రూపాయల ఆర్థిక సహాయం అందచేత

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఫిబ్రవరి 20(నిజం న్యూస్ ) గురువారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందిన మంద రవి దహన సంస్కారాలకు చేయూతను అందించిన 2004-05 పదోవ తరగతి పూర్వ విద్యార్థుల బృందం ఉదయం మంద రవి గారు పరమానందించినారు అది తెలుసుకున్న టువంటి వారి యొక్క మిత్ర బృందం వెళ్లి వారి యొక్క కుటుంబాన్ని పరామర్శించి. దహన సంస్కరాలు చేయడానికి మంద రవి గారి కుటుంబం ఆర్థిక పరిస్థితిని గుర్తించి. విద్యార్థుల నుండి గురువుల నుండి. సేకరణ చేసిన 33500 రూపాయలు . వారి యొక్క కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ అసోసియేషన్ వైస్ చైర్మన్ కే నాగార్జున గారు ఫ్రెండ్స్ అసోసియేషన్ కార్యదర్శిగూడూరు సందీప్ గారు. ఫ్రెండ్స్ అసోసియేషన్ కోశాధికారి ఆర్ హరీష్ గారు. మరియు ఎం రాజుగారు బి జగదీష్ ఎస్ రామకృష్ణ, కమ్మంపాటి కిరణ్, రుద్రోజు నరేష్,దండు వెంకన్న, అశోక్, కార్తీక్,కృష్ణ, కపిల్ తదితరులు వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేయడం జరిగింది.

## రోడ్డంతా గుంతలే.. నర్సంపేట మార్కెట్ 17 వ వార్డు రోడ్డుకు మోక్షమెపుడు



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఫిబ్రవరి 20(నిజం న్యూస్ )నర్సంపేట రైతు మార్కెట్ సమీపంలో ఉన్న 17 వ వార్డు మట్టి రోడ్ అడుకో గుంత.. గజానికో గొయ్యిలా మారాయి. గతుకులు, గుంతల రోడ్లపై ప్రయాణం ప్రాణసంకటంగా మారింది. వర్ష కాలం వస్తే రోడ్లపై వర్షపు నీరు నిలవడంతో ఎక్కడ గుంత ఉందో.. ఏ పక్కన గొయ్యి ఉందో తెలియక వాహన దారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అంతర్గత రోడ్ల దుస్థితి ఘోరంగా మారింది. చినుకు పడితే చిత్తడిగా మారి వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. వర్షాలకు ఉన్న రోడ్లు దెబ్బతింటే.. కంకర తేలిన రహదారుల్లో ప్రయాణం అంటేనే వాహనదారుల్లో వణుకు వస్తోంది. రాత్రి వేళ గుంతలు పడిన మార్గాల్లో ప్రయాణించాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.అంతే కాకుండా సైడు కాల్వలు సరిగా లేక అక్కడ ఉన్న వారు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు వెంటనే అధికారులు స్పందించి సీ సీ రోడ్, సైడ్ కాల్వలు వేపివ్వాలని అక్కడ ఉన్న వార్డు ప్రజలు కోరుచున్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బాలికకు ఆర్థిక సహాయాన్ని అందించిన మరిపెడ యాదవ సంఘం



డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ ఫిబ్రవరి 20 నిజం న్యూస్ మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో గత కొద్ది రోజుల క్రితం మేడిద పల్లి నుండి మరిపెడకు ఆటోలో వస్తున్న సమయంలో లారీ ఎదురుగా వచ్చి ఆటోని ఢీకొనడంతో మరిపెడ బంగ్లా సెయింట్ అగస్టీన్ స్కూల్ ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థిని వలక సమంత యాదవ్ కు తీవ్ర గాయాలు కావడంతో హైదరాబాద్ ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు...ఆర్థికంగా వెనుకబడి ఉన్న .కుటుంబానికి హాస్పిటల్ ఖర్చులతో మరింత భారం ఎక్కువైంది ఈ సంఘటన తెలుసుకున్న మరిపెడ మండల యాదవులు మరిపెడ మండల యాదవ సంఘం నుండి స్పందించి యాదవ సంఘం తరపున చిన్నారి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం గురువారం 12500 రూపాయలను ఆర్థిక సహాయం అందించడం జరిగింది.. ఇంకా మనసున్న దాతలు ఎవరైనా ముందుకొచ్చి తమకు తోచిన సహాయం చేయగలరని ఆ చిన్నారి తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు రేఖ అశోక్ యాదవ్, రేఖ రమేష్ యాదవ్, కలంచెర్ల వెంకన్న యాదవ్, ఉడుగుల రాజు యాదవ్, మారబోయిన రమేష్ కాట్రాజ్ యాదవ్, మట్టిపల్లి సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## ఎల్లంపేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులు అయినా వేళ




డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ ఫిబ్రవరి 20 నిజం న్యూస్ మరిపెడ మండలం ఎంపీపీస్ ఎల్లంపేట ప్రాథమిక పాఠశాలలో గురువారం రోజున స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులే ఉపాధ్యాయులు అయి తమ తోటి పిల్లలకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోతు. వెంకన్న, బి .విజయ్ కిరణ్, యం.లలిత,యం.శోభ , పి.ప్రసాద్,డి.లలిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తొర్రూరు ప్రాంత సమస్యలపై పాలకుల నిర్లక్ష్యం విడనాడాలి

### - సమస్యల పై కరపత్రాన్ని విడుదల చేసిన వామపక్ష పార్టీల నాయకులు..



తొర్రూరు ఫిబ్రవరి 20 (నిజం చెప్పుతాం)తొర్రూరు ప్రాంత సమస్యల పరిష్కారానికి పాలకులు నిర్లక్ష్యం విడనాడాలని దశల వారి ఆందోళనలో భాగంగా తొర్రూర్ లో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద తొర్రూరు ప్రాంత సమస్యల పై కరపత్రాన్ని వామపక్ష పార్టీల నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు సిపిఐ ఎంఎల్ మాస్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, సిపిఎం జిల్లా నాయకులు బొల్లం అశోక్, సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్ లులి మాట్లాడుతూ, తొర్రూరులో మంజూరైన వద్ద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని, ఆస్పత్రి నిర్మాణాన్ని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఉండాలని అన్నారు. తొర్రూరు ప్రధాన రహదారిపై డ్రైనేజీని నిర్మాణాన్ని పూర్తి చేస్తూ కరెంటు పోల్స్ తొలగించాలని రోడ్డు నుండి డ్రైనేజీ వరకు సిసి రోడ్డు నిర్మించాలని అన్నారు. మినీ ట్యాంక్ బండ్ పనులు జరగకపోవటం తో వాటి నిర్మాణానికి వచ్చిన నిధులు మురిగిపోతున్న ప్రభుత్వం స్పందించకపోవడం సరి కాదన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టి ఇల్లు లేని వారికి నివాసాన్ని కల్పించాలని అన్నారు. డివిజన్ కేంద్రమైన తోరూరులో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు ముఖ్యంగా ఎస్ టి ఓ, ఫైర్ స్టేషన్,ఇరిగేషన్ ఆఫీస్ తో పాటు మినీ స్టేడియం తదితర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన నిర్మాణాన్ని చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు రైతులకు అంతర్గత రోడ్ల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని అన్నారు. పై డిమాండ్ల పరిష్కారం కోసం ఈనెల 22న తొర్రూర్ ఆర్డీవో ఆఫీస్ ముందు తొర్రూర్ ప్రాంత ప్రజా సమస్యల పోరాట వేదిక ఆధ్వర్యంలో జరుగు నిరసన కార్యక్రమాన్ని ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, సిపిఎం తొర్రూర్ మండల కార్యదర్శి ఎండీ యాకుబ్, సిపిఐ తొర్రూర్ మండల నాయకులు గణపురం లక్ష్మణ్ , సిపిఐ మండల సహాయ కార్యదర్శి కిరణ్ , వీరన్న, జమ్మల శ్రీను, మార్క సాంబయ్య, తిమ్మిడి రవి, ధరావత్ యాకన్న, వెంకన్నతోపాటు మహేందర్ మురళి బాలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మాదక ద్రవ్యాలను నియంత్రించాలి...

### - మాదక ద్రవ్యాల వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలి.

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి.20, (నిజం న్యూస్).జిల్లాలో మాదక ద్రవ్యాలను నియంత్రించాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. గురువారం ఐ.డి.ఓ.సి లోని కాన్ఫరెన్స్ హాలులో ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్, స్థానిక సంస్థల, రెవెన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, కె.వీరబ్రహ్మచారీ లతో కలిసి సంబంధింత అధికారులతో జిల్లా స్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ (ఎన్‌కార్డ్)సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నివారణకు పోలీసశాఖ కృషి చేస్తోందని, వాటికి ఇతర శాఖలన్నీ సహకారం అందించాలన్నారు. జిల్లాలో గంజాయి రవాణాను అరికట్టే దిశగా దృష్టి సారించాలని, గంజాయి ఒక సామాజిక దురాచారంగా తయారైందన్నారు. దీనిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు కళాజాత బృందాలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించాలని అన్నారు. సంక్షేమ హాస్టళ్ళలోని విద్యార్థులకు, వీటిపై అవగాహనా కల్పించేందుకు వివిధ రకాల పోటీలు నిర్వహించాలని, పాఠశాల విద్యార్థులకు ప్రార్థన సమయాలలో పలు సందేశాలతో అవగాహన కల్పించాలని, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలన్నారు. ప్రతీ పట్టణ మండల, గ్రామ స్థాయిలో రెవెన్యూ, పోలీసు యంత్రాంగం కలిసి మాదక ద్రవ్యాల నివారణకు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రత్యేకించి గంజాయి వివిధ మార్గాల ద్వారా రవాణాలో ఉందని, వాటిపై పోలీసు యంత్రాంగం ఎప్పటికప్పుడు నిఘా పెట్టి నియంత్రించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని, దీనికి ఇతర శాఖలనుండి కూడా సహకారం అందించాలన్నారు. మాదకద్రవ్యాల రవాణా మరియు ఉత్పత్తి చేయడం చట్టవ్యతిరేకమైన చర్య అని, జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ఈ మాదకద్రవ్యాల సరఫరా ఎక్కువగా ఉన్నదని అటువంటి ప్రాంతాల్లో పోలీసు శాఖ ద్వారా నిరంతర పర్యవేక్షణ జరుగు తెలిసి ్ందని, ఇట్టి చర్యలకు పాల్పడిన వారు కఠినంగా శిక్షించ బడుతారని తెలిపారు. ప్రజలు ముఖ్యంగా యువతీ, యువకులు ఈ మాదకద్రవ్యాల బానిసై తమ ఉన్నత భవిష్యత్తును నాశనం చేసుకోరాదని కోరారు. అదే విధంగా గంజాయికి బానిసైన వారి కోసం మెడికల్ విభాగం ఆధ్వర్యంలో డీఅడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. గంజాయి వినయోగం ఎక్కడ కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రతీ పాఠశాలలో,కాలేజీల్లో మాదక ద్రవ్యాలపై యువతకు అవగాహన పరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలోమహబూబాబాద్, తొర్రూరు ఆర్డీవో లు కృష్ణవేణి, గణేష్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట్ లకావత్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు డీఎంహెచ్‌వో డాక్టర్ మురళీధర్, డ్రగ్ ఇన్స్పెక్టర్ ఉమారాణి, జిల్లా టి.బి. కంట్రోల్ అధికారి డాక్టర్ వెంకట్రాములు, ట్రైబల్ వేల్ఫేర్ డి.డి దేశీరాం, డి.ఐ.ఈ.ఓ మాదార్ ,బి.సి డెవెలప్మెంట్ అధికారి నరసింహస్వామి, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్, ప్రభుత్వ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ లీల, విద్యశాఖ అధికారి శ్రీరాములు సి.సెక్షన్ సూపరింటెండెంట్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# చెన్నారావుపేట మండలంలో ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్ ఎన్నికల ప్రచారం

### - బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఫిబ్రవరి 20(నిజం న్యూస్ )వరంగల్, నల్గొండ, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలంలోని వివిధ హైస్కూల్ విద్యాలయాలనుబీసీ సంక్షేమ సంఘం చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ మండల బీసీ సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్ ఆవరణలో ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్ కరపత్రాలను ఉపాధ్యాయుల సమక్షంలో బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొని ఆవిష్కరించారు. అనంతరం డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ చెన్నారావుపేట మండలంలోని హైస్కూల్ విద్యాలయాలకు వెళ్లి అక్కడ ఉన్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్న ఉపాధ్యాయులను కలిసి ఉపాధ్యాయ ఎన్నికల్లో పోటీ చేస్తున్న స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న సుందర్ రాజ్ యాదవ్ కు మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు వరంగల్ జిల్లా కార్యదర్శి మరియు చెన్నారావుపేట మండల ఇంచార్జ్ చెన్నూరి రవి ముదిరాజ్, నియోజకవర్గ నాయకులు మరుపల వీరస్వామి, మండల అధ్యక్షురాలు బండి విజయ, చెన్నారావుపేట గ్రామ మహిళా అధ్యక్షురాలు ముంజ లక్ష్మి, సిహెచ్ రంజిత్ ముదిరాజ్, కొడకండ్ల శ్యామ్, అనిల్, ప్రశాంత్, కృష్ణ మోహన్, మేడి రమేష్, ఆరె శిరీష, గోపు రమాదేవి, పద్మ సృజన, కవిత లతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శంకర్ కుటుంబానికి హెల్పింగ్ హాండ్స్ ఆదరణ. మానవత్వానికి మరో ఉదాహరణ



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20,( నిజం న్యూస్) మానవత్వం మర్చిపోతున్న సమాజంలో సేవాభావాన్ని ఆచరణలో పెడుతూ, అవసరంలో ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తున్న హెల్పింగ్ హాండ్స్ సంస్థ మరోసారి తన గొప్ప మనసును చాటుకుంది. మహబూబాబాద్ జిల్లా, కురవి మండలం, బంచరాయితండ గ్రామానికి చెందిన బాదావత్ శంకర్ అకాల మరణం చెందడంతో, వారి కుటుంబం తీవ్ర దుఃఖంలో మునిగిపోయింది. కుటుంబాన్ని ఆదుకునే ప్రధాన ఆయువును కోల్పోవడం వారి జీవితాన్ని తారుమారు చేసింది.శంకర్ మరణ వార్త తెలిసిన వెంటనే హెల్పింగ్ హాండ్సభ్యులు.హృదయపూర్వకంగా స్పందించి, కుటుంబానికి మౌలిక అవసరాలైన నిత్యవసర సరుకులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పేదరికంతో పోరాడుతూ, కుటుంబానికి అండగా నిలిచిన శంకర్ ఈ లోకాన్ని వదిలి వెళ్లినప్పటికీ, వారి కుటుంబానికి మద్దతుగా నిలవడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యతగా హెల్పింగ్ హాండ్స్ గుర్తించింది.సహాయానికి కర్తవ్యబద్ధత %-% హెల్పింగ్ హాండ్స్ గొప్పతనం"మేమున్నాం" అనే మాటను వాగ్దానంగా కాకుండా, చేతల ద్వారా నిరూపించే హెల్పింగ్ హాండ్స్ సభ్యులు శంకర్ కుటుంబానికి అండగా నిలిచారు. హెల్పింగ్ హాండ్స్ సభ్యుల సమాచారంతో, ఈ సహాయ కార్యక్రమాన్ని సత్వరమే అమలు చేసి, బాధిత కుటుంబానికి తక్షణ ఉపశమనాన్ని అందించారు.కేవలం శంకర్ కుటుంబానికే కాదు, బంచరాయితండ గ్రామంలోని ఇతర పేద కుటుంబాలకు కూడా హెల్పింగ్ హాండ్స్ వారి సహాయ సహకారాన్ని అందిస్తూ, ఒక వెలుగు దివిటీగా మారింది. అవసరంలో ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా నిలిచే ఈ సంస్థ భవిష్యత్తులో మరిన్ని మానవతా కార్యక్రమాలు చేపట్టాలని సంకల్పబద్ధంగా ముందుకు సాగుతోంది.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన హెల్పింగ్ హాండ్స్ సభ్యులకు హృదయపూర్వక అభినందనలు. సమాజంలో మానవత్వం ఇంకా జీవించి ఉందని, అవసరంలో ఉన్నవారిని ఆదుకోవడమే నిజమైన ధర్మమని హెల్పింగ్ హాండ్స్ నిరూపిస్తోంది. బాదావత్ శంకర్ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆశిస్తూ, హెల్పింగ్ హాండ్స్ సభ్యుల నిస్వార్థ సేవకు మనసారా నమస్కరిస్తున్నాం.

# ఘనంగా, ఏవి న్యూస్,2025, నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



తొర్రూరు ఫిబ్రవరి 20 (నిజం చెప్పుతాం) మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు డివిజన్, కేంద్రంలో, సంచలనం సృష్టిస్తున్న, అనుదిన వార్త, (ఏ వి న్యూస్), 2025, క్యాలెండర్, ను, మాజీ, రైతుబంధు, జిల్లా కోఆర్డినేటర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, రామ సహాయ, కృష్ణ కిషోర్ రెడ్డి, చేతుల మీదుగా, ఆవిష్కరించడం జరిగింది, ఈ సందర్భంగా, కిషోర్ రెడ్డి మాట్లాడుతూ, తొర్రూరు డివిజన్ కేంద్రంలో గల, పలు ప్రాంతలలో గల, సమస్యలను, వివిధ రకాలైన ప్రారంభోత్సవాలను, పలు ఉద్యోగుల సమస్యలను, గ్రామ పట్టణ వాడలలో, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, ప్రభుత్వ ఉన్నత అధికారులకు, రాజకీయ నాయకులకు, తెలిసేలా, కృషి చేస్తున్న, తొర్రూరు డివిజన్ ఏవి న్యూస్ ప్రతినిధి, మహమ్మద్ అమీర్, ను, అభినందించడం జరిగింది, అంతేకాదు, ప్రభుత్వానికి ప్రజలకు, మంచి వారధిగా పనిచేస్తున్న, ఛానల్ ఏవి న్యూస్ అని అన్నారు , ఈ సందర్భంగా, ఏవి న్యూస్ ప్రతినిధి, మహమ్మద్ అమీర్, మాట్లాడుతూ, ప్రజలందరి సహాయ సహకారాలు, మా ఏవి న్యూస్ యాజమాన్య, సహకారంతో, ఈరోజు ఈ స్థాయికి, రావడం జరిగిందని, అన్నారు, ఈ కార్యక్రమంలో, కిషోర్ రెడ్డి తో పాటు, జర్నలిస్ట్ జి. వినోద్ రెడ్డి, పెందోటకిషన్, నిజం న్యూస్ వెల్తూరి పూర్ణ రామచందర్, రామలింగం, అనిల్ రెడ్డి, లోకొండ రాములు వేల్పుల రమేష్ , కాగితపు ప్రభాకర్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఇక అక్రమ రవాణా ఇసుక కొనసాగదు..

జయశంకర్ భూపాలపల్లి నిజం చెపుతాం ఫిబ్రవరి 20: మహాదేవ పూర్ మండలంలోని బొమ్మాపూర్, ఎల్కేశ్వరం, అన్నారం, పలుగుల,పూసుకు పల్లి, ముద్దులపల్లిలో ఇసుక రీచ్ లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి మైనింగ్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్ శ్రీధర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 24/7 ఇసుక కోసం ఆన్లైన్ సేవలను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. ఈ సేవల ద్వారా ప్రజలకు మరింత సులభంగా, పారదర్శకంగా ఇసుక లభించేందుకు వీలు కలుగుతుందని తెలిపారు. రీచ్‌లలో ఇసుక తీయు కార్యకలాపాలను సమీక్షించడంతో పాటు, ప్రతి రోజు ఎన్ని టన్నుల ఇసుక తీస్తున్నారని, రవాణా జరుగుతుందని టీఎస్ ఎండిసి, మైనింగ్ అధికారు లను అడిగి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా ఇసుక అందుబాటులో ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. 24/7 ఆన్లైన్ ప్రక్రియ ద్వారా ఇసుక కొరత లేకుండా బుకింగ్ చేయడానికి అవకాశం కల్పించామని తెలిపారు. ఆయా ఏరియాల్లో ఇసుక స్టాకు, గోదావరిలో ఇసుక తీయు విధానాన్ని పరిశీలించారు. స్టాకు పాయింట్, రీచ్ లకు వచ్చు వాహనాలు,లోడింగ్ తో వెళ్ళు మార్గాలల్లో సిసి కెమెరాలు ఏర్పాటు ద్వారా పటిష్ట పర్యవేక్షణ చేయడానికి సిసి కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. విద్యుత్, సోలార్ యూనిట్లు ఏర్పాటు ద్వారా విద్యుత్తు సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. రోజు వారీ ఎంత ఇసుక రవాణా జరుగుతుందనే వివరాలు అడిగి తెలుసుకున్న కార్యదర్శి 8 నుండి 10 వేల మెట్రిక్ టన్నులకు పెంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వాహనాలు నిలుపుదల చేయడం వల్ల రైతులకు, ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని రవాణాను నియంత్రణ చేసేందుకు



ఇసుక స్టాక్ ఏర్పాటుకు అలాగే వాహనాలు నిపుదలకు పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇసుక కొరత రాకుండా రాష్ట్రవ్యాప్తంగా నూతన ఇసుక రీచ్ లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఇసుక కొరత రాకుండా స్టాక్ నిల్వలు పెంచి ఇసుక నిల్వలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. గోదావరి నుండి ఇసుక తీయటానికి యంత్రాలను పెంచాలని ఆయన సూచించారు. ఇసుక రవాణాకు నిర్దేశించిన అదనంగా 3 గంటలు కేటాయిస్తామని నిర్దేశించిన లక్ష్యం మేర ఇసుక రవాణ చేయాలని ఆయన ఆదేశించారు. నిర్దేశించిన స్టాకు ప్రకారం ఇసుక తరలించేందుకు వాహనాలుకు అనుమతి ఇవ్వాలని తెలిపారు. కాంట్రాక్టురుకు కమిషన్ చెల్లింపు లు క్రమం తప్పకుండా చెల్లిస్తామని ఇసుక తీయుటకు అదనపు యంత్రాలు ఏర్పాటు చేయాలని, ఇసుక నిల్వలు పెంచాలని సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. లారీలు కాంటా



వేసేందుకు అదనపు వేయింగ్ మిషన్ ఏర్పాటు చేయాల్సి ఉన్నదని, ప్రత్యామ్నాయంగా ప్రయివేటు వేయింగ్ మిషన్ ను వినియోగించుకోవాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఇసుక రవాణా, లభ్యతపై కఠినమైన నిఘాతో అక్రమ రవాణాను అరికట్టేందుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. వాహనాలు రద్దీ నియంత్రణకు, నిలిపి ఉంచకుండా వాహనాలు నియంత్రణ చేసేందుకు ఆన్లైన్ బుకింగ్ ప్రకారం. క్రమపద్ధతిలో వాహనాలు రీచ్ కు వచ్చే విధముగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెకింగ్ పాయింట్ ఏర్పాటు ద్వారా నిశిత పరిశీలన జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిజి ఎంఐడిసి విసి అండ్ ఎండి సుశీల్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, టీఎస్ఎం ఐడిసి పిఓ రంగారెడ్డి, మైనింగ్ ఎడి జయరాజు, తహసీల్దార్ ప్రహ్లాద రాథోడ్, నాయబ్ తహసీల్దార్ కృష్ణ ఇతర విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకస్మికంగా తనిఖీ చేసినడివిజన్ వ్యవసాయ సంచాలకులుశ్రీనివాస్ రావ్ నాయక్





గూడూరు ప్రతినిధి ఫిబ్రవరి 20 నిజం చెబుతాం గూడూరు మండలంలోని తీగలవేణి, గాజులగట్టు, గూడూరు, బొద్దుగొండ గ్రామాల్లోని ఎరువుల దుకాణాలను మహబూబాబాద్ డివిజన్ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాస్ రావ్ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఎరువుల దుకాణదారులతో మాట్లాడుతూ స్టాక్ రిజిస్టర్లు బిల్ బుక్ లో నిరంతరం వ్యవసాయ అధికారి దగ్గర అప్డేట్ చేయించుకోవాలని అన్నారు యూరియాను ఎక్కువ మోతాదులో కాకుండా అధికారుల సూచనల మేరకు తగిన మోతాదులో వాడాలని చెప్పారు రైతుల అందరికీ అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచుతామని ఎటువంటి కొరత లేకుండా చూస్తామని చెప్పారు అదేవిధంగా తీగలవేణి, గ్రామంలో డిజిటల్ క్రాప్ బుకింగ్ సర్వేను పర్యవేక్షించారు ఈ కార్యక్రమంలో గూడూరు మండల వ్యవసాయ అధికారి ఎండి అబ్దుల్ మాలిక్ గారు మరియు గుండెంగా క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి మధు గారు మరియు రైతులు పాల్గొన్నారు

# ఆరోగ్య శాఖ నియమ నిబంధనలు పాటించని ప్రైవేట్ ఆసుపత్రుల పై చర్యలు తీసుకోవాలి...

**- అర్హత లేని వ్యక్తులతో ల్యాబ్, మెడికల్ షాపులు నడిపిస్తున్న ఆస్పత్రులను సీజ్ చేయాలి.**

**- రికార్డులు మెయింటెన్ చేయని ఆయుష్ హాస్పిటల్ ను సీజ్ చేయాలి.**

**- లోకల్ బాడీ కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో ను కోరిన బోడ రమేష్ నాయక్,**

**- ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 28,( నిజం న్యూస్)జిల్లా కలెక్టర్ కార్యాలయంలో లోకల్ బాడీ కలెక్టర్ లెనిన్ ని గురువారం కలిసి మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఆరోగ్యశాఖ నియమా నిబంధనలు పాటించని ప్రైవేట్ ఆస్పత్రుల పై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందించిన ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్,రమేష్ నాయక్ మాట్లాడుతూ, మహబూబాబాద్ అతిపెద్ద గిరిజన జిల్లా ఈ గిరిజన జిల్లాలో ఉన్నటువంటి గిరిజన ప్రజలయొక్కఅమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొని ఆరోగ్యశాఖ నియమ నిబంధనలు పాటించకుండా టెస్టుల పేరుతో, సర్జరీల పేరుతో లక్షల రూపాయలలో అధిక డబ్బుల వసూళ్లకు పాల్పడుతున్నారు. అయినా కూడా ప్రజలు జీవితం పై ఆశ తోటి తమకున్న ఆస్తులను అమ్ముకుని ఆసుపత్రి యాజమాన్యం వారు అడిగినంత డబ్బులు చెల్లిస్తున్నారు. అయినా కూడా వాటికి సంబంధించిన రికార్డులను మెయింటైన్ చేయడం లేదు. ప్రైవేట్ ఆస్పత్రులలో ధరల పట్టికలు ఉండవు, సరియైన మిషనరీలు ఉండవు, సరియైన మౌలిక సదుపాయాలు ఉండవు, పార్కింగ్ ఉండదు. అనుభవం లేని వారితో ల్యాబ్ లను నడిపిస్తున్నారు. అర్హత లేని వారితోటి మెడికల్ షాపులను నిర్వహిస్తున్నారు. ఇటువంటి ఎన్నో సమస్యలు ఉన్నా కూడా స్థానికంగా జిల్లా కేంద్రంలో ఉండే జిల్లా ఆరోగ్య శాఖ జిల్లా అధికారి ఏమాత్రం పట్టించుకోవడం లేదు. జిల్లా కేంద్రంలోని ఆయుష్ ఆసుపత్రి (బంధం చెరువు) లో ఆస్పత్రి ఏర్పాటు చేసినప్పటినుండి ఇప్పటివరకు రికార్డులను మెయింటెన్ చేయడం లేదు. సీఎం రిలీఫ్ ఫండ్ కోసం అప్లై చేసుకుంటే ఇప్పటివరకు ఆ హాస్పిటల్ నుండి అప్రూవల్ చేయడం లేదు. అమాయక గిరిజనులను గత ఆరు నెలల నుండి ఆసుపత్రి



చుట్టూ తిప్పించుకుని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ కారణంగా సంబంధిత వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ఆలస్యం అవుతుంది. ఇటువంటి ఆస్పత్రులపై పర్యవేక్షణ చేసి ఆరోగ్యశాఖ నియమా నిబంధనలు పాటించని ప్రైవేట్ హాస్పిటల్స్ లపై చర్యలు తీసుకుని రికార్డులు మెయింటైన్ చేయను ఆయుష్ హాస్పిటల్ ను సీజ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యా ఇది చుడండయ్య

**- నీటి కుంటలా మారిన వివేకానంద కాలనీ వీధి రోడ్డు**



సంగా రెడ్డి నారాయణ ఖేడ్ ప్రతి నిధి ఫిబ్రవరి 20 (నిజం చెపుతాం )సంగారెడ్డి నారాయణ ఖేడ్ నియోజకవర్గం. మున్సిపల్ పట్టణం లో గల వివేకానంద కాలనీ రోడ్డు నీటి కుంటలా మారి పాదచారులకు. కాలనీ వాసులకు. పిల్లలకు చాలా ఇబ్బందిగా మారింది. పక్క విధులలో ఐటివల సి సి రోడ్డులు వేయడంతో ఆ విధులలో ఉన్న నీరు అన్ని వివేకానంద పాఠశాల ముందుకు వచ్చి నిలువడంతో గురువారం నాడు ఇద్దరు చిన్నారులు ఈ మాడుగులో పడ్డారు. దీంతో కాలనీ వాసులు తీవ్రఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి సి సి రోడ్డు వేయాలనీ కాలనీ వాసులు కోరుతున్నారు

# వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు...

**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి.20. (నిజం న్యూస్)రానున్న వేసవిలో జిల్లాలో ఎక్కడ కూడా నీటి ఎద్దడి ఏర్పకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో తో కలిసి ఎంపీఓ, ఎం.పి.డి.ఓ లు మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రానున్న వేసవిలో నీటి ఎద్దడి నెలకొన్న ప్రాంతాలను గుర్తించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అందుకుగాను సమస్యాత్మక ప్రాంతాల్లో పైప్ లైన్లు మరమ్మత్తులు చేయించి నీటి ఎద్దడిని నివారించాలన్నారు. వేసవి కాలంలో నీటి సరఫరాలో సమస్యలు ఎక్కడ ఉత్పన్నమవుతాయో గుర్తించి పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. లీకేజీ మరమ్మతులు ఏమైనా ఉంటే వాటిపై దృష్టి పెట్టి ఎక్కడ కూడా త్రాగునీటి సరఫరాలో సమస్యలు రాకుండా చూడాలని అధికారులకు సూచించారు. గ్రామ పంచాయతీ పరిధిలో అధికారులు సమన్వయంతో పనిచేసి రాబోయే వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ప్రణాళిక బద్ధంగా పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా నీటి పంపులు, మోటర్లు, వాల్స్ లు పైపులకు సంబంధించి మరమ్మతులు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైతే సమస్యలు ఉన్నాయో ఆయా గ్రామాలను నీటి సరఫరా అధికారులు సందర్శించి అందుకు కావలసిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నీరు వృధా కాకుండా చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీ.ఈ.ఓ పురుషోత్తం, డి.పి.ఓ హరిప్రసాద్, మిషన్ భగీరథ ఈ.ఈ



కృష్ణారెడ్డి, ఎం.పి.ఓ, ఎం.పి.డి.ఓ లు, వివిధ శాఖల అధికారులు, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కులాంతర వివాహము చేసుకున్న జంటకు ప్రోత్సాహక బహుమతి అందజేత



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20 (నిజం న్యూస్) నారాయణపేట జిల్లా లోకుర్తి గ్రామానికి చెందిన అనిల్ మరియు మమత కులాంతర వివాహం చేసుకుని పోత్సాహుమతి కొరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్నారు. ప్రోత్సాహక బహుమతి మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిదనలు పంపగా వారికి రు.2.50 రెండు లక్షలయాభై వేల రుపాయల ప్రోత్సాహక ప్రోత్సాహక బహుమతి మంజూరు అయింది అట్టి చెక్కును బుధవారం సివిఆర్ భవన్ లో శాసన సభ్యురాలు డా.పర్ణిక రెడ్డి చేతుల మీదుగా ఆ దంపతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఉమాపతి, మార్కెట్ కమిటి చైర్మన్ శివారెడ్డి మాజీ చైర్మన్ నాగరాజు డైరెక్టర్ బోయశరణప్పతో పాటుగా జిల్లా కార్యాలయ సిబ్బంది పూజారి నర్సింహులు వసంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలను పరిశీలించిన కమిషనర్ అఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్...



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20 ( నిజం న్యూస్) నారాయణపేట మండలం అప్పక్ పల్లి ప్రభుత్వ వైద్య కళాశాలను బుధవారం కమిషనర్ అఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ మరియు జాతీయ ఆరోగ్య మిషన్ ఆర్. వి.కర్ణన్ పరిశీలించారు. ఈ నెల 21 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నారాయణ పేట పర్యటన సందర్భంగా బుధవారం నారాయణ పేటకు వచ్చిన ఆయన అప్పక్ పల్లి వద్ద గల వైద్య కళాశాల ను పరిశీలించి, సీఎం పర్యటన నేపథ్యంలో కళాశాలలో జరిగే ప్రారంభోత్సవాలు శంకుస్థాపనల గురించి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో చర్చించారు. అనంతరం కలెక్టర్ తో కలిసి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని, ప్రభుత్వ చిన్నపిల్లల ఆసుపత్రిని సందర్శించి ఆయా ఆసుపత్రులలో రోగులకు అందిస్తున్న సేవల గురించి వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు. వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్ కిషన్ వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జన్మదిన వేడుకలు

## - యావత్ భారత జాతికి స్ఫూర్తి చత్రపతి శివాజీ మహారాజ్.

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20 ( నిజం న్యూస్)హిందుపద పాదశాయి చత్రపతి శివాజీ మహారాజ్ 395 జయంతి సందర్భంగా లోకాయపల్లి గోపాలస్వామి ప్రాంగణంలో వెలిసిన తుల్జాభావానిమాతకు రఘువీర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు కూరగాయల మార్కెట్ వీధిలో నిర్వహించిన ఆరెకటిక సంఘం సభ్యులు చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. రఘువీర్ యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుత హిందూ సమాజంలోని దుస్తితులను పారద్రోలి దేశం కోసం ధర్మం కోసం మనమందరం శివాజీ బాటలో పయనించాల ని పిలుపునిచ్చారు. భారతజాతి ఒక్కటే అని వెలుగెత్తి చాటిన మహనీయుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు. విదేశీ పాలకులను తరిమికొట్టేందుకు తన ప్రాణాన్ని పణంగా పెట్టి పోరాడిన వీరుడు చత్రపతి శివాజీ అని పేర్కొన్నారు సుశీల హైందవ సామ్రాజ్యాన్ని నిర్మించి ప్రజలకు చక్కటి పరిపాలన



అందించిన మహనీయుడు అని పొగిడారు. ఆ మహనీయుడు జయంతి సందర్భంగా ఆయన గొప్పతనాన్ని స్ఫూర్తిని గుర్తు చేసుకోవాలన్నారు భారత జాతిని ఏకతాటిపైకి తెచ్చిన గొప్ప నాయకుడు అని శివాజీ జీవితంలో ముస్లిం రాజుల దురగాతాలను ఎలుగెత్తి చాటిన గొప్ప మహనీయుడని అన్నారు. యావత్ భారత జాతికి స్ఫూర్తి ప్రదాత చత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యకటిక సంఘం గౌరవాధ్యక్షులు నరసిములు మండ్రే సభ్యులూ రమేష్ మాండ్రే, లింగేశ్ మండ్రే మదన్ అడ్వకేట్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓ.షణ్ముక్ అనారోగ్య బాధితునికి 2లక్షల రూపాయల ఎల్ఓసి లెటర్ ను అందజేసిన ఎమ్మెల్యే



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఫిబ్రవరి 20 (నిజం చెబుతాం)మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ హెచ్ బీ కాలనీకి చెందిన ఓ.షణ్ముక్ అనే నిరుపేద అనారోగ్య బాధితునికి సైనిక్ పూరి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 2లక్షల రూపాయల ఎల్ఓసి లెటర్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ తో కలిసి అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పి.ప్రభాకర్ రెడ్డి, జెట్టా కిషోర్, నేమూరి మహేష్ గౌడ్, నిరంజన్ చారి, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# 1104 యూనియన్ నూతన సబ్ డివిజన్ బాడి ఏకగ్రీవంగా ఎన్నిక

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20 ( నిజం న్యూస్) నారాయణపేట పట్టణం లో విద్యుత్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ సబ్ డివిజన్ నూతన బాడి ని బుధవారం మధ్యాహ్నం స్థానిక ప్రాంతీయ కార్యాలయంలో విద్యుత్ కార్మికులు సర్కిల్, డివిజన్ కార్యవర్గం నేతృత్వంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సబ్ డివిజన్ నూతన బాడి ::నారాయణపేట సబ్ డివిజన్ అధ్యక్షునిగా భీమప్ప , సెక్రటరీ ఉంద్యాల శ్రీనివాసులు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా సురేష్ , అడిషనల్ సెక్రటరీ ఎన్.రమేష్, సబ్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ గా శ్రీహరి లతోపాటు సెక్షన్ లీడర్స్ మరికల్ సెక్షన్ లీడర్ భాస్కర్ , ధన్వాడ సెక్షన్ లీడర్ అచ్యూతారెడ్డి, నారాయణపేట రూరల్



సెక్షన్ లీడర్ సందీప్, నారాయణపేట సెక్షన్ లీడర్ జంగిటి నారాయణ, దామరగిద్ద సెక్షన్ లీడర్ జీ.హన్మంతుల ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ అధ్యక్షుడు పోలెమోని గోవింద్ రాజు, సెక్రటరీ మొగులప్ప , వర్కింగ్ ప్రెసిడెంట్ నూనె రఘు, అడిషనల్ సెక్రటరీ జీ రవీంద్ర చారీ, డివిజన్ సెక్రెటరీ శ్రీధర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్, అడిషనల్ సెక్రటరీ మధుసుధన్ గౌడ్, సర్కిల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జె.వెంకటేష్, ఫోర్ మెన్ మల్లికార్జున్ విద్యుత్ శాఖ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ జిహెచ్ఎంసి పరిధిలో డస్ట్ బిన్లు మాయం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 20 (నిజం చెబుతాం)ఉప్పల్ మైన్ రోడ్, హబ్సిగూడ మెయిన్ రోడ్ రామంతాపూర్ మెయిన్ రోడ్ ...యందు జిహెచ్ఎంసి గతంలో.. ఏర్పాటు చేసిన డస్ట్ బిన్లు గుర్తు తెలియని వ్యక్తులతో అపహరించ బడినది. ప్రజల సౌకర్యార్థం, ప్రజల ఆరోగ్య పరిస్థితులని ఉద్దేశించి ఇ%ఎ%డస్ట్ బిన్స్ ఏర్పాటు చేయడం అయినది. 11బి1బి25 నుండి 19బి2బి25 తేదీలలో జరిగిన ఫీల్డ్ ఇన్స్పెక్షన్ ప్రకారం డస్ట్ బిన్ లు దొంగతనం అయినట్టు ...మా అడ్మినిస్ట్రేషన్ దృష్టికి వచ్చినది. ఇట్టి...డస్ట్ బిన్ల దొంగలించడం అనేది. జిహెచ్ఎంసి కి తీరని ఆర్థిక నష్టం గాభావిస్తున్నాం. ఇట్టి విషయం...మా జిహెచ్ఎంసి కమీషనర్కు తెలియ చేస్తూ సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్ %ఁ% సర్కిల్ ఇన్స్పెక్టర్, ఉప్పల్ వారికి కూడా తేది..20బి2బి25 నాడు... వ్రాత పూర్వకంగా తెలియ చేస్తూ....దొంగలించిన వారిని...గాలించి పట్టుకోమని. కోరాం అన్నారు,

# మేడిపల్లి మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

జగిత్యాల, ఫిబ్రవరి 20 (నిజం చెపుతాం).గురువారం రోజున మేడిపల్లి మండలం లోని ఆయా గ్రామాల వారీగా ఇంటి పన్ను వసూలు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో కచ్చితంగా 100 శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని అధికారులకు ఆదేశించారు.మార్చ్ 8 వరకు ప్రతి గ్రామంలో ఇంటి పన్ను వసూలు పూర్తి చేయాలని అన్నారు.రానున్న వేసవికాలం దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి కి ఇబ్బందులు లేకుండా



పక్కాగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.బోర్ వెల్స్ చేతి పంపు లు 3 హెచ్పి మోటార్స్ సింగల్ ఫేస్ మోటార్స్ ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే రిపేరు చేసి అందుబాటులోకి తీసుకురావాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. మేడిపల్లి భీమారం రెండు మండలాలు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు అందించేందుకు మిషన్ భగీరథ అధికారులతో సమన్వయం చేసుకువలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.నర్సరీలు కంపోస్ట్ యార్డ్ వాటర్ ప్లాంటేషన్ పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.ప్రతి రోజూ ఉదయం 7 గంటల నుండి ప్రతి గ్రామంలో ట్రాక్టర్లు తిరగాలని చెత్త సేకరణ



చేయాలని అన్నారు.ఈ సమావేశంలో ఆర్డీవో, జివాకర్ రెడ్డి డిపిఓ , మధన్ మోహన్, ఎంపీ ఓ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు పునాదికి మరో అడుగు ముందుకేసిన వెంకటేశ్వర యాచరిస్ యాజమాన్యం



## కళాశాల నిర్మాణానికి 25 లక్షల రూపాయల చెక్కును షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ కు అందజేత..

షాద్ నగర్ నిజం చెపుతాం ఫిబ్రవరి 20 నిరుపేద విద్యార్థులకు షాద్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వారా విద్యను అందించేందుకు భవిష్యత్తు పునాది తరాలకు విద్యను అందించేందుకు షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఒక అడుగు ముందుకు వేసి కళాశాల నిర్మాణాన్ని చేపడుతున్న క్రమంలో అదే తరహాలో కొందరు దాతలు సహకరించి పేద విద్యార్థులకు భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా ఉండాలని కళాశాల నిర్మాణానికి ఆర్థిక సహాయం చేస్తున్నారు అదే తరహాలో గురువారం నాడు వెంకటేశ్వర యాచరిస్ యాజమాన్యం జనరల్ మేనేజర్ కేజీ ఆనంద్ మరియు ఫైనాన్షియల్ మేనేజర్ శ్రీనివాసరావు షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ కు నూతన జూనియర్ కళాశాల నిర్మాణానికి 25 లక్షల రూపాయల చెక్కును అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి అల్వాల్ రెడ్డి రవికుమార్ లింగారెడ్డిగూడెం అశోక్ తదితరులు పాల్గొన్నారు...

# మట్టి తవ్వకాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

జగిత్యాల, ఫిబ్రవరి 20 (నిజం చెపుతాం ). గురువారం రోజున కోరుట్ల పట్టణంలోని శివారులోని ఏసుకొని గుట్టని ఆర్డీవో జివాకర్ రెడ్డి తో కలసి కలెక్టర్ బి సత్యప్రసాద్ పరిశీలించారు.అక్రమ మట్టి తవ్వకాలు ఉపయోగించిన జెసిబిని ఆ ప్రాంతంలో చూసి దానిని సీజ్ చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మట్టి ఇసుక రవాణాపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.అక్రమ మట్టి రవాణా జరగకుండా పక్కాగా చర్యలు తీసుకోవాలని అన్నారు.యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ కోసం ఏసుకొని గుట్ట ప్రాంతంలో 1254 సర్వే నెంబర్ లో ఉన్న 15 ఎకరాల ప్రభుత్వ భూమిని కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురికాకుండా ఉండేందుకు కావాల్సిన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.అనంతరం కోరుట్ల మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీలు చేశారు.మున్సిపల్ కార్యాలయంలోని పలు విభాగాలను



సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. మున్సిపల్ కార్యాలయానికి సంబంధించిన పలు రికార్డులు రిజిస్టర్లను ఇంటి పన్ను రికార్డులను పరిశీలించారు. 100% ఇంటి పన్ను సకాలంలో పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశించారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని



త్రాగునీటికి ఇబ్బంది లేకుండా కావాల్సిన అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో, ఆర్డీవో జీవాకార్ రెడ్డి, ఎమ్మార్వో , మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సామాన్య కార్యకర్తగా పెండ్లి వేడుకలకు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మాడ్గుల ఫిబ్రవరి 20 (నిజం చెపుతాం):రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తుర్కయంజాల్ మున్సిపాలిటీ మన్నెగూడలో బిఎంఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన ఓ వివాహ వేడుకకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి సామాన్య కార్యకర్తగా పెండ్లి వేడుకలకు హాజరైనట్టు కాంగ్రెస్ ఓ ముఖ్య నాయకుడు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గర పర్సనల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న పురుషోత్తం రెడ్డి కూతురు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను సీఎం కుటుంబ సభ్యులు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో



ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి బుయ్యాని మనోహర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రోడ్డు కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలక మధుసూదన్ రెడ్డి పలువురు ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న నూతన మధువరులు.

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 20 ( నిజం చెపుతాం ) : - శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రథమ కుమారుడు రాగం అనిరుధ్ యాదవ్, పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ కుమార్తె జాగృతి సాయి వివాహము ఇటీవల జరిగిన సందర్భంగా ఇరు కుటుంబాల సభ్యులు తెలంగాణ ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాద్రి (యాదగిరిగుట్ట) శ్రీశ్రీశ్రీ లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకుని నూతన వధూవరులతో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం



సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. అనంతరం కొమురవెల్లిలోని మల్లన్న స్వామి వారి ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని నూతన వధూవరులకు స్వామి వారి ఆశీస్సులు ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ప్రియుడి ఇంటి ఎదుట ప్రియురాలి... మౌన పోరాటం

### - మల్లెపాక నాగరాజు పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కుటుంబ సభ్యుల డిమాండ

తుంగతుర్తి, ఫిబ్రవరి 20 నిజం చెపుతాంగత మూడు సంవత్సరాల నుంచి తనను ప్రేమించి తాను లేకుంటే జీవించలేనని ఎన్నెన్నో మాయమాటలు చెప్పి.. ప్రేమ ముగ్గులోకి దించి చివరకు కాదు పొమ్మని... మరో అమ్మాయితో పెళ్లికి సిద్ధమయ్యాడు. ఇది తెలిసిన ప్రేమించిన యువతి గురువారం ప్రియుడి ఇంటి ఎదుట మౌన పోరానికి దిగింది. యువతి, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నాగారం మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన మల్లెపాక నాగరాజు హైదరాబాద్ అంబర్ పేట లో పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు. తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన సుంకరి తిరుమల అనే యువతిని ప్రేమించానని తన వెంటపడి నువ్వు లేకుంటే బ్రతకలేని చెప్పి ప్రేమించినట్లు చెప్పాడు. నేపథ్యంలో అప్పటి నుండి ఒకరికి ఒకరు చూడకుండా ఉండలేకపోయారు. యువతిని పలుమార్లు నాగరాజుతో మనం ఇద్దరం పెళ్లి చేసుకుందాం అనగా ఇప్పుడెందుకు తొందర నీకు నేను ఉద్యోగం ఇప్పిస్తా కొన్ని డబ్బులు ఖర్చయితాయి అని చెప్పి తన దగ్గరి నుంచి డబ్బులు తీసుకొని ఉద్యోగం ఇక్కించకపోగా కొన్ని రోజులు ఆగమని యువతిని మభ్యపెడుతూ వచ్చాడన్నారు. తీరా ఆ యువకుడు వేరొక యువతితో పెళ్లికి సిద్ధమయ్యాడని తెలిసి ప్రియుడి ఇంటికి చేరుకోగా ఇంట్లో ఎవ్వరూ లేకపోవడంతో గ్రామస్తుల సహకారంతో ఎదుట మౌన



పోరాటం చేస్తోంది. తమకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీని కుటుంబసభ్యులు వేడుకుంటున్నారు.

# బీసీ సేన నూతన కమిటీ ఎన్నిక



### - షాద్ నగర్ అసెంబ్లీ అధ్యక్షులుగా చంద్ర శేఖరప్ప ఎన్నిక..

షాద్ నగర్ నిజం చెపుతాం ఫిబ్రవరి 20 షాద్ నగర్ పట్టణంలో ఈరోజు దేవిగ్రాండ్ లో బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ గారి ఆధ్వర్యంలో బీసీ సేన నూతన కమిటీ ఎన్నికల సమావేశం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ గారుహాజరై షాద్ నగర్ అసెంబ్లీ అధ్యక్షులుగా శేఖరప్ప గారిని ఎన్నిక చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీసీ సమాజ అభివృద్ధి, హక్కుల సాధన, రాజకీయ ప్రాధాన్యత పెంపు తదితర అంశాలపై విశ్లేషణాత్మకంగా చర్చించారు. బీసీల ఐక్యతకు, సామాజిక న్యాయ సాధనకు బీసీ సేన అహర్నిశలు శ్రమిస్తోందని ఆయన అన్నారు. నూతన కమిటీ సభ్యులను అభినందిస్తూ, బీసీ హక్కుల కోసం ఆగకుండా పోరాడాలని, సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. బీసీ యువత రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ముందుకు రావడానికి బీసీ సేన నిరంతర పోరాటం సాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బీసీ సేన నేతలు,ప్రముఖులు అందే బాబయ్య,సత్యం,లక్ష్మణ్ డా,,రాజు %=వీూ% సంఘం ప్రెసిడెంట్, చందూలాల్, ఎస్ శంకరయ్య,జగదీష్ గౌడ్,మల్లేష్ గౌడ్,శివ కుమార్ ముదిరాజ్, ఎం రవి, రాఘవేంద్ర,రమేష్,వరప్రసాద్,చందు,సత్యం, హరీష్ కుమార్, నరేష్,రమేష్,సాయి కుమార్,కాట్న రాజేష్ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# సీసీ మీద సిసి రోడ్డు... నిబంధనలకు తూట్లు..

### - వీధుల్లో మూడు ఇల్లు ఉన్న సిసి రోడ్డే.. అందర్నీ ఆశ్చర్యపరుస్తున్న ఎన్ ఆర్ జి ఎస్ పథకం.

### - కాంట్రాక్టర్ కు బిల్లు ఇచ్చేదే లేదంటున్న.. పంచాయతీరాజ్ డిఇ

తుంగతుర్తి ఫిబ్రవరి 20 నిజం చెపుతాంతుంగతుర్తి మండలంలో కొన్ని గ్రామాల్లోని వీధులు పూర్తిస్థాయిలో సిసి రోడ్లు నిర్మాణం చేపటకపోవడంతో కష్టాలు అనుభవిస్తుండగా మరొక ప్రక్క ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద సుమారు కోటి రూపాయల విలువగల పనులు మంజూరు కాగా కాంట్రాక్టర్ ఇస్తారాజ్యంతో వీధుల్లో గతంలో సిసి రోడ్డు నిర్మాణం ఉండగా తిరిగి మళ్లీ సిసి రోడ్డు పోయించిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. తుంగతుర్తి మండల కేంద్రంలో నూతన సీసీ రోడ్ల నిర్మాణం కొరకు ఎన్ఆర్ఈజీఎస్ కింద సుమారు కోటి విలువగల పనులు మంజూరయ్యాయి. ఈ పనుల్లో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంతో కొన్ని గ్రామాలలో ఏకంగా పోయించిన సీసీ రోడ్లపై ఆ గ్రామానికి సంబంధించిన గ్రామపంచాయతీ ట్యాంకర్ తో సీసీ రోడ్డున క్యూర్ చేయడం జరిగిందని వాదనలు వినిపిస్తున్న దరుణంలో మళ్లీ తుంగతుర్తి మండల కేంద్రంలోని ఓ వీధిలోని సిసి రోడ్డుపై మళ్లీ తిరిగి సిసి రోడ్డును పోయించడం జరిగింది. కొన్ని వీధిలో ఏకంగా ఒకటి రెండు ఇండ్లు ఉన్నా సరే దబా దబా పనులు సంబంధిత పంచాయతీరాజ్ అధికారులు లేకున్నప్పటికీ పూర్తి చేయడం జరుగుతుంది. ప్రభుత్వాన్నిబంధన ప్రకారం సీసీ మీద సిసి రోడ్డు పోయిస్తే బిల్లు రాదు ...బిల్లు చేయరు కాంట్రాక్ట్ నియంత పోకడతో పనులు వేగవంతంగా చేసి బిల్లులు తీసుకోవాలని దుర్బుద్ధితో సాగుతున్నట్లు సమాచారం. జరిగిన సంఘటనపై జిల్లా కలెక్టర్ పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. నాకు సిసి రోడ్డు పోస్తున్నట్టు చెప్పలేదు నేను బిల్లు చేయను. తుంగతుర్తి పంచాయతీరాజ్ డిఇ లింగ



నాయక్ ప్రభుత్వం నిబంధన ప్రకారం ఒక సిసి రోడ్డు మీద మరొక సిసి రోడ్డు పోస్తే బిల్లు చేయరు బిల్లులు రావు బిల్లులు ఇయ్యరు అని పేర్కొన్నారు. సీసీ రోడ్డు మీద పోసిన సీసీని పరిశీలిస్తామని తెలిపారు

# సైన్స్ ప్రగతి మానవాళి అభివృద్ధికి గీటు రాయి



హుజూర్ నగర్ ఫిబ్రవరి 20 నిజం చెప్పుతా న్యూస్ జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సైన్స్ వారోత్సవాలలోభాగంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జేవీవి నాయకులు పీవీ దుర్గాప్రసాద్ మానవ ప్రగతిలో సైన్స్ పాత్ర గురించి జడ్.పి.హెచ్.ఎస్ బురుగడ్డ,కరక్కయలగూడెం పాఠశాలలో వివరించారు. విద్యార్థులు శాస్త్రీయ దకృథాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. డార్విన్ జీవరిణామ సిద్ధాంతాన్ని గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నలబోలు శ్రీనివాసరెడ్డి ఉపాధ్యాయులు బొల్లం వెంకటేశ్వర్లు, ఆర్ శ్రీనివాస్ వీరాస్వామిమైసయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా యాన్యువల్ డే సెలబ్రేషన్స్



హుజూర్ నగర్ ఫిబ్రవరి 20 నిజం చెపుతాం న్యూస్ స్థానిక విజయ విద్యా మందిర్ (వివిఎం ) పాఠశాలలో అంగరంగ వైభవంగా యాన్యువల్ డే సెలబ్రేషన్ పాఠశాల యాజమాన్యం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రొవిన్స్ ఎల్ జనరల్ సిస్టర్ శౌరీలు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకథని వెలికి తీసి వారికి విలువలతో కూడిన విద్యను అందిస్తున్న ఏకైక విద్యా సంస్థ విజయ విద్యా మందిర్ అని ఆమె తెలియజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ ఎస్సై ముత్తయ్య పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధ కలిగి వారి యొక్క గుణగణాలను పరిశీలిస్తూ వార ఏంచేస్తున్నారని ఎప్పటికప్పుడుతల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని వారికి మంచి మార్గం నేర్పించాలని సమాజం పట్ల పెద్దలపట్ల దేశం పట్ల ఏ విధంగా నడుచుకోవాలో వారికి నేర్పించాలని ఆయన తెలియజేశారు పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు సంస్కృత కార్యక్రమాలు వివిధ సాహిత్య కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ సదానాయకఫాదర్ మారయ్య సిస్టర్ సుందరిమంజుల హరిబాబుఉపాధ్యాయులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎల్ఆర్ఎస్ రద్దు చేయాలి

### - బి.ఆర్.ఎస్ .పార్టీ నాయకుడు నవీన్

నేరేడుచర్ల ఫిబ్రవరి, 20 నిజం చెపుతాం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఎల్.ఆర్.ఎస్ . పన్నువిధానాన్నిరద్దు చేయాలని బీఆర్ఎస్ పార్టీ నాయకుడు రాపోలు నవీన్ కుమార్ అన్నారు. గురువారం స్థానిక విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎల్ .ఆర్ . ఎస్ పన్నును రద్దు చేస్తామని చెప్పి ఇప్పుడుబలవంతంగా వసుళ్ళూ చేస్తున్నారని విమర్శించారు. వెంటనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఎల్.అర్.ఎస్.రద్దు చేసి ప్రజలపై భారం తగ్గించాలని కోరారు.

# ఇసుక ట్రాక్టర్ పై కేసు నమోదు చేసిన ఎస్ఐ

హుజూర్ నగర్ ఫిబ్రవరి 20 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ ఎస్సై జి.ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం నమ్మదగిన సమాచారం రాగాసిబ్బందితో యుక్తముగా లింగగిరి గ్రామానికి వెల్లుచుండగా మార్గమద్యలో కాచవారిగూడెం స్టేజ్ వద్దకు రాగానే హుజూర్ నగర్ పట్టణానికి చెందిన యరగొర్ల గంగరాజు ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా లింగగిరి వాగు నుండి ఇసుక రవాణా చేస్తుండగా పట్టుబడి చేసి కేసు నమోదు చేయటం జరిగింది. ఎవరైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడును ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



# సోమప్ప జాతర వాల్ పోస్టర్ విడుదల చేసిన ఆలయ పాలకవర్గ సభ్యులు

నేరేడుచర్ల ఫిబ్రవరి, 20 నిజం చెపుతాం న్యూస్ : నేరేడుచర్ల మండలంలోని బూర్గుల తండా గ్రామం, సోమవారం గ్రామం లో తెలిసినఅతి పూరాతణమైన సోమప్ప సోమేశ్వర దేవాలయం వద్ద ఈనెల 24 నుండి 26 వరకు జరిగే జాతర వాల్ పోస్టర్ను గురువారం ఆలయ ప్రాంగణలో చైర్మన్ చిత్తనూరు సత్యనారాయణ ఆలయ కమిటీతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 26న శివరాత్రిని పురస్కరించుకోని నిర్వహించే సోమప్ప సమేశ్వరుని జాతరకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవాలని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ సురేశ్ రెడ్డి, ఆలయ వైస్ చైర్మన్ పెండెం



సైదులు, డైరెక్టర్లు బాలమని, నాగు, నాయకులు రహీం, ప్రవీణ్, అజయ్, పాండు నాయక్, రంగారెడ్డి, కృష్ణారావు, వెంకయ్య, సైదులు, గోవర్ధన్, కరుణాకర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు వృద్ధులకు పేదలకు బియ్యం పంపిణీ

భద్రాచలం ఫిబ్రవరి 20 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంలోని పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి నెల జరిగేటువంటి బియ్యం పంపిణీ కార్యక్రమంలో గురువారంముఖ్య అతిథులుగా జాతీయ మానవ హక్కుల సంఘం అధ్యక్షులు బి వంశీ తేజ నాయక్, మరియు సభ్యులు యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు పొడుతూరి ప్రేమ్ సాయి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపకులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వికలాంగులకు వృద్ధులకు మరియు పేదలకు ప్రతినెల దాతల సహకారంతో బియ్యం మరియు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని అలాగే ఈ సమస్య ఎలా ఉంటుందో ప్రత్యక్షంగా నేను ప్రతిరోజు మా ఇంట్లో చూస్తాను కనుక ఈ బాధ పడే వారికి చేయూతగా ఉండాలని నా వంతు సాయం నేను అందించాలని ఈ సమాజంలో అనేకమంది వికలాంగులు అనేక అవస్థలు పడుతున్నారని అలాగే వృద్ధులు పేదలకు కొన్నిచోట్ల కనీస సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు అలాగే దాతలు కూడా సహకరించి మా యొక్క సేవా సమితి చేసే సేవా కార్యక్రమాలకి తగినంత సహాయ సహకారాలు అందించి వారు కూడా పాల్గొని మా యొక్క సేవా కార్యక్రమాలను ఎప్పటికప్పుడు విజయవంతంగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపకులు



కొమ్మగిరి వెంకటేశ్వర్లు, సభ్యులు కోటా ప్రభాకర్ రావు, మారం ఈశ్వర్ రెడ్డి, కుంజా అర్జున్, పెనుబల్లి దుర్గారావు, అలవాల రాజా పెరియర్ గారు, కొప్పుల తిరుపతి, మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత మరియు మారం వీరమణి ఇతర తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల లో టీచర్స్ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన అధికారులు

### - తాసిల్దార్, ఎంఈఓ, ఎస్ఐ, పర్యవేక్షించారు.



నేరేడుచర్ల ఫిబ్రవరి, 20 నిజం చెపుతాం న్యూస్ : ఈనెల 27న జరిగే నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణలో భాగంగా స్థానిక జెడ్పీహెచ్ఎస్ లో ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాన్ని గురువారం తాసీల్దార్ సైదులు, ఎంఈవో సత్యనారాయణ రెడ్డి, ఎస్ఐ రవిందర్ లు కలిసి పరిశీలించారు. మండలంలో మొత్తం 95 మంది టీచర్స ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని, దానికి అనుగుణంగా అన్నీ ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. వారి వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మదు. ఉపాధ్యాయులు కొనతం వెంకట్ రెడ్డి, వెంకటేశ్వరరావు రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

# ఎస్పీ రోహిత్ రాజ్ ను కలిసిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్...



భద్రాచలం ఫిబ్రవరి 20 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఎస్పీరోహిత్ రాజ్ ని కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్ మర్యాద పూర్వకంగా కలిసి ముస్లీం ల అతి పెద్ద పండుగా పవిత్ర రమజాన్ మాసం వచ్చేనెల 02/03/2025 ప్రారంభం అవుతున్న సందర్భంగ భద్రాద్రికొత్తగూడెం జిల్లా లోని ముస్లిం సోదరులకు ఏలాంటి అవంచనియ సంఘటనలు జరగకుండా మరియు రమజాన్ ఉపవాసాల సమయంలో ఇఫ్తార్, మరియు రాత్రితరబి నమాజ్ సమయాల్లో ఆలస్యం అవుతుంది. కావున జిల్లా, మండలాలలో ఉన్నటువంటి జామ మస్జిద్ ల వద్ద ఎలాంటి గొడవలు కాకుండా 30 రోజులు బందోబస్త్ ఏర్పడు చెయ్యవలసిందిగ కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో కొత్తగూడెంనియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు గౌస్ మొయినుద్దీన్, కొత్తగూడెం టౌన్ సెక్రటరీ ఖామర్, మరియు కొత్తగూడెం పట్ట మైనారిటీ మహిళ అధ్యక్షురలు షబానా, పాల్వంచ పట్టణ అధ్యక్షురలు ఫర్జన, హసీనా, అస్మా, తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన కల్పిస్తున్న హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ టీం



తల్లాడ ఫిబ్రవరి 20 (నిజం చెప్తాం) ఈరోజు ఖమ్మం జిల్లా సత్తుపల్లి జలగం వెంగళరావు డిగ్రీ కాలేజీలు ఈరోజు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చట్టాలపై హక్కులపై పోక్సో చట్టం విద్య హక్కు చట్టం సైబర్ నేరాలు ఆన్లైన్లో మోసాలు బాల్య వివాహాలు తదితర చట్టాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది ఈ యొక్క అవగాహన సదస్సు కు ముఖ్య అతిథులుగా నేషనల్ ప్రెసిడెంట్ అండ్ ఫౌండర్ డాక్టర్ బొడ్డపాటి దాసు నేషనల్ కోఆర్డినేటర్ అండ్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ చిన్న ఏసు నేషనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఝాన్సీ మేడ్చల్ డిస్టిక్ ప్రెసిడెంట్ బి ఉజ్వల మరియు కాలేజీ ప్రిన్సిపాల్ గోపి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని యొక్క అవగాహన సదస్సు విజయవంతం చేయడం జరిగినది అదేవిధంగా ఈరోజు డిగ్రీ కాలేజీలో ఇంటర్నల్ కంప్లీట్ కమిటీ వేపించడం కూడా జరిగినది అదేవిధంగా ఆర్టీసీ డిపోలో డి ఎం తో కంప్లీట్ ఫామ్ చేయడం జరుగుతుంది అదేవిధంగా ఈరోజు అధికారులకు సమక్షంలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సభ్యుల సమక్షంలో మేడ్చల్ జిల్లాకు చెందినటువంటి బి ఉజ్వల ఐడి కార్డు తో పాటు ఇంటర్నల్ కమిటీ ఫామ్ అధికారికంగా సన్మానించడం జరిగినది

# ఏఎంసీ కాలనీ ప్రజల సమస్యలు పరిష్కరించాలి...



**- అల్లాడి జయరాజ్ డిమాండ్**

భద్రాచలం ఫిబ్రవరి 20 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:స్థానిక ఏఎంసీ కాలనీ నందు దళిత ప్రజా సంఘం ముఖ్య కార్యకర్తలసమావేశంనిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు అల్లాడి జయరాజు పాల్గొని మాట్లాడుతూ.ఏఎంసీ కాలనీ ఏర్పడి 20 సం"గడుస్తున్న ప్రభుత్వానికి, అధికారులకు కనిపించడం లేదని, ఏఎంసి కాలనీలో నివసిస్తున్న ప్రజల సరైనోడు రోడ్లు, సైడ్ కాలువలు, విద్యుత్ సౌకర్యం సక్రమంగా లేక అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ప్రభుత్వానికి ఎన్నికలు వచ్చినప్పుడుమాత్రమే ఏఎంసీ కాలనీ ప్రజలు గుర్తుకొస్తారని దుయ్యబట్టారు. ఏం సి కాలనీ వరదలు చిన్నప్పుడల్లా సరైన వ్యవస్థ లేకపోవడం వల్ల ఇబ్బంది పడుతుందని అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా తాత్కాలిక వసతులు కల్పించి సమస్యను పరిష్కరించకుండా దాటవేస్తూ కాలయాపన చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ఏఏంసి కాలని ప్రజల సమస్యలను సర్వే చేసి తెలుసుకొని పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏ ఏం సి కాలనీ ప్రజల తరఫున దళిత ప్రజా సంఘం ఆధ్వర్యంలో ఎంతటి త్యాగాలు కని సిద్ధమై పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో దళిత ప్రజా సంఘం నాయకులు శ్యామ్, బర్ల రామకృష్ణ, శ్రీను, కొండ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ (డి ) పార్టీరాష్ట్ర అధ్యక్షులు, నరాల సత్యనారాయణ అమ్మ నరాల లక్ష్మి స్వర్గస్తులైనారు



భద్రాచలం ఫిబ్రవరి 20 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:నరాల సత్యనారాయణ తల్లిగారైన నరాల లక్ష్మి, సోమవారం 10:30 గంటలకు స్వర్గస్తులైనారు.నరాల సత్యనారాయణ, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా, సఖి జాతీయ మహిళా మండలి నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ గా,నరాల సేవా చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్గా కొనసాగుతున్నారు నరాల సత్యనారాయణ, మాతృమూర్తి నరాల లక్ష్మి, కల్లూరు మండలం పా యపూర్ గ్రామంలో గత 40 సంవత్సరాలుగా జీవిస్తున్నారు నరాల లక్ష్మి,తన కుమారులైన నరాల సత్యనారాయణ,ని,నరాల సైదులుని ఉన్నత చదువులు చదివించి భవిష్యత్తులో మంచి స్థితికి తీసుకొని వచ్చినారువ్యవసాయ రంగంలో కష్టపడుతూ మహిళా రైతుగా కీర్తి ప్రతిష్టల అర్జించినారు. నరాల లక్ష్మి,కి ఇద్దరు కొడుకులు, ఇద్దరు కుమార్తెలు. వారిలో చిన్న కుమారుడైన నరాల సత్యనారాయణ, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగుతున్నారు తన మాతృమూర్తి నరాల లక్ష్మి, చిన్నతనము నుంచి వ్యవసాయ రంగంలో కష్టపడుతూ నలుగురు బిడ్డలను పెంచి వారిని ఒక ఉన్నత స్థితికి తీసుకొచ్చిన మహిళా రైతుగా కీర్తి ప్రతిష్టల అర్జించినారు నరాల సత్యనారాయణ, మాతృమూర్తి నరాల లక్ష్మి, పేరిట ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 17వ తారీఖున శ్రీనరాల సేవా చారిటబుల్ ట్రస్ట్ తరఫున వస్త్ర దానం, అన్నదానం చేయడం జరుగుతుందని నరాల సత్యనారాయణ, తెలియజేశారు.

# నాయకా.. ఇంతకు తమరు ఏపార్టీ నో?

**- తిరిగేది ఒక పార్టీలో**
**- ఉండేది మరో పార్టీ నాయకులతో**
**- పైరవీల కోసం నానాపాట్లు**
**- నవ్వుకుంటున్న మండల ప్రజానీకం**
**- అధికారులను సైతం.. బురిడి కొట్టిస్తున్న ఘనుడు.**






చర్ల ఫిబ్రవరి20 (నిజం చెపుతాం) మండలంలో ఓ నాయకుడిని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు.అధికారంలోకి ఏ పార్టీ ఉంటే ఆ పార్టీ నాయకులు ఎమ్మెల్యేలు ఎంపీల పంచన చేరినవ్విపోదురుగాక నాకేంటి అన్న చందంగా వ్యవహరిస్తున్నాడనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి... అసలు ఆ నాయకుడు ఏ పార్టీ? అంటూ మండల ప్రజలు చెవులు కొరుక్కుంటున్నారు!ఇదిలా ఉంటే గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ఎంపీలు ఎమ్మెల్యేలు నా వాళ్ళు అంటూ వారి చుట్టూ తిరిగినా అతగాడు ర్యాంప్ ల పేరిట అక్రమాలకు పాల్పడి నేడు కోట్లకు పడగలెత్తడానే ఆరోపణలు లేకపోలేదు. అధికారం రుచి చూసిన అంతగాడు నాటి నుండి నేటి వరకు సగం బిఆర్ఎస్ సగం కాంగ్రెస్ నాయకుడిగా చెలామణి అవుతున్నాడు...అధికారికంగా కాంగ్రెస్ కండువా కప్పుకోనప్పటికి భద్రాచలం ఎమ్మెల్యే చర్లలో అడుగిడితే చాలు అన్నీ తానే అంటున్నాడంట! అతగాడికి అధికారం ఎక్కడ ఉంటే అక్కడే ఆయా ఎమ్మెల్యేల చుట్టూ చేరి నానా హంగామా చేస్తుండడం పరిపాటిగా మారిందనే చెప్పాలి! అయితే ఆ నాయకుడిని చూసి ఆయా పార్టీలకు చెందిన నేతలు తలలు పట్టుకుంటున్నట్లు వినికిడి వారు సైతం అతగాడి తీరుతో అసహనానికి లోనవుతున్నారనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి..... కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైతం సదరు తీరును ఎమ్మెల్యేకి వివరించినప్పటికి ఉపయోగం లేకుండా పోయిందనే ఆరోపణలు వినవస్తున్నాయి!ఒక పార్టీలో ఉంటూ ఇసుక రీ స్ లకోసం మరో పార్టీ నాయకులను ఎమ్మెల్యేలను సైతం బురిడీ కొట్టిస్తున్నాడు. కేవలం ఇసుక రీస్ ల కొరకు అధికార పార్టీని అడ్డుపెట్టుకొని మండలంలో ఎమ్మెల్యేల సమావేశాలు ఎక్కడున్నా అక్కడకు హాజరై హడావుడి చేస్తున్నాడు. అక్కడ ఉన్న నాయకులకు ప్రజలకు ఈ నాయకుడు ఏ పార్టీకి చెందిన నాయకుడు అనేది అర్థంకాని పరిస్థితి. నాయకులు కార్యకర్తలు ఏ పార్టీ అని అడిగితే నేను బిఆర్ఎస్ పార్టీ నాయకుడిని. ఇసుక రీస్ ల కొరకు అధికార పార్టీ ఎమ్మెల్యే మంత్రులతో సన్నిహితంగా ఉంటున్నానని. అధికార పార్టీ కండువా కప్పుకోలేదని బహటగా మాట్లాడటం అధికార పార్టీ నాయకులను. కార్యకర్తలను ప్రజలను అబ్బుర పరుస్తున్నాయి.

# సివిక్ యాక్షన్ ప్రోగ్రాం నిర్వహించిన సిఆర్పిఎఫ్ 212 బెటాలియన్

భద్రాచలం ఫిబ్రవరి 20 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన కిష్టారాంలో సిఆర్పిఎఫ్ 212 బెటాలియన్ ఒక సివిక్ యాక్షన్ ప్రోగ్రామ్ను నిర్వహించింది, ఈ కార్యక్రమంలో రేంజ్ కొంటా డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఆపరేషన్స్) సూరజ్‌పాల్ వర్మ మరియు 212 బెటాలియన్ కమాండెంట్ దీపక్ కుమార్ శ్రీవాస్తవ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం గ్రామస్తులలో భద్రతా భావాన్ని కలిగించడం కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల అన్ని సంక్షేమ పథకాల గురించి సాధారణ ప్రజలకు సమాచారం అందించడం.ఫిబ్రవరి 18, 2020న కడుటి గుబ్బల్‌లో నక్సలైట్లతో పోరాడుతూ అమరవీరుడైన షహీద్ కన్హై మాంఝీకి పుష్పగుచ్ఛాలు అర్పించడం ద్వారా కార్యక్రమం ప్రారంభమైంది. మంగళగూడ, సనంపెంట, కిష్టారాం, అమపెంట, కాసారం, పటేల్‌పర, బజార్‌పర మరియు పలోడి వంటి సమీప గ్రామాల నుండి దాదాపు 250 మంది గ్రామస్తులుఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు మరియు ఈచొరవనుఎంతోఅభినందించారు.గ్రామస్తులకు చీరలు,దుప్పట్లు, లుంగీలు-ధోతీలు,చెప్పులు, పాత్రలు, సోలార్ లైట్లు, నీటి నిల్వ ట్యాంకులు, మరియు వ్యవసాయ పనిముట్లైన స్పేడ్స్, పికాక్స్, కొడవళ్లు మరియు కలుపు తీసే పనిముట్లు వంటి ముఖ్యమైన వస్తువులను పంపిణీ చేశారు. పిల్లలకు విద్య మరియు వినోదాన్ని ప్రోత్సహించడానికి, కిష్టారామ్ ఆశ్రమ పాఠశాలకు టెలివిజన్‌తో పాటు పాఠశాల యూనిఫాంలు, బ్యాగులు, నోట్‌బుక్‌లు, పుస్తకాలు, పెన్సిళ్లు, పెన్నులు మరియు క్రీడా పరికరాలను అందించారు. కాసారం క్రికెట్ అసోసియేషన్‌కు బ్యాట్లు, బంతులు, వాలీబాల్‌లు మరియు ఫుట్‌బాల్‌లు వంటి క్రీడా వస్తువులను కూడా పంపిణీ చేశారు. అదనంగా, గ్రామస్తుల రాకపోకలను సులభతరం చేయడానికి సైకిళ్లను పంపిణీ చేశారు.ఒక వైద్య శిబిరం కూడా నిర్వహించబడింది, ఇక్కడ సుమారు 80 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు.ఈ కార్యక్రమంలో, రేంజ్ కొంటా డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఆపరేషన్స్) సూరజ్‌పాల్ వర్మ గ్రామస్తులను ఉద్దేశించి, వారితో సంభాషించారు మరియు ఏవైనా సమస్యలు ఉంటే శిబిరాన్ని సందర్శించవచ్చని, వాటిని వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సెకండ్-ఇన్-కమాండ్ గజేంద్ర బహదూర్.సింగ్,సెకండ్-ఇన్-కమాండ్ శ్రీ దినేష్ కుమార్, డిప్యూటీ కమాండెంట్ సునీల్



ఖించి, నిశాంత్ సూద్ మరియు కృష్ణ కుమార్, అసిస్టెంట్ కమాండెంట్లు డాక్టర్ ఎన్. శ్యామ్ కుమార్, డాక్టర్ నిఖిల్ కుమార్, ఇతర సబార్డినేట్ అధికారులు మరియు 212 బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భిన్న రుచుల సమ్మేళనంతో "టేస్టీ ఫుడ్ ఫెస్టివల్

భద్రాచలం ఫిబ్రవరి 20 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:పాల్వంచప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) పాల్వంచలో మహిళా సాధికారిత, భాగ్య, ఎన్ఎస్ఎస్ మరియు ఎంటర్ ప్రిన్యూర్ షిప్ డెవలప్మెంట్ సెల్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులు టేస్టీ ఫుడ్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తెలంగాణలోని సంప్రదాయ వంటకాలను తయారు చేసి ప్రదర్శించారు. ప్రదర్శించిన వంటకాలు అందరినీ అమితంగా ఆకట్టుకున్నాయి.తెలంగాణ వంటకాలైన పులిహోరా, రాగిజావ, రవ్వలడ్డూ, సున్నుండలు, జొన్నరొట్టెలు, మరియు సేమ్యా డబల్ కా మీటా, ఫ్రూట్ సలాడ్, క్యారెట్ హల్వా,వంటి వివిధ రకాల వంటకాలు దాదాపు 40 కి పైగా రకాలను తయారు చేసి ప్రదర్శించి వాటిని విద్యార్థులకు మరియు కళాశాల సిబ్బందికి ఒక్కొక్క ఐటమ్ 10 రూపాయలు 15 రూపాయలు 20 రూపాయలకు అమ్మడం జరిగింది దీనిని నగదు రహిత లావాదేవీల కోసమని కామర్స్ విభాగం వారు క్యూఆర్ కోడ్ ను ఏర్పాటు చేశారు. ప్రస్తుత కాలంలో విచ్చలవిడిగా కళ్లకు ఆకట్టుకునే, నోటికి రుచిని అందించే విధంగా ఉండే రంగురంగుల ఆహార పదార్థాలు ఆరోగ్యానికి హానిచేస్తాయంటూ ఏ రకమైన ఆహార పదార్థాలను తింటే శరీరంలోని ఏ అవయవానికి ఉపయోగపడుతుందో విద్యార్థినులు వివరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి పద్మ మాట్లాడుతూ సంప్రదాయ వంటకాలే ఆరోగ్యదాయకం అన్నారు. విద్యార్థినులు చదువుతోపాటు వారిలో దాగిఉన్నసృజనాత్మకతను ఆహారపదార్థాల ప్రాధాన్యత గురించి తెలియజేయడానికి ఇలాంటి ఫుడ్ ఫెస్టివల్ దోహదపడతాయన్నారు. అనంతరం కళాశాల వైస్ ప్రిన్సిపల్ మరియు ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ జె మాధవి మాట్లాడుతూ.కళాశాలలో ఇలాంటి ఫుడ్ ఫెస్టివల్ ను నిర్వహించడం వలన విద్యార్థులు వివిధ సంస్కృతులనుఅనుభవించడానికి, అభినందించడానికివీలు కల్పించడం,వంట నైపుణ్యాలు, జట్టుకృషిని నేర్చుకోవడానికి ప్రోత్సహించడం,విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులలో సమాజభావాన్నిపెంపొందించడం,విద్యార్థులకు ఆహార పదార్థాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భాగ్య కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ శ్రీదేవి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ వేముల కామేశ్వర రావు ఎంటర్ ప్రిన్యూర్ షిప్ డెవలప్మెంట్ సెల్ కోఆర్డినేటర్ పారెల్లి శ్రీనివాస్, సీనియర్ ఫ్యాకల్టీ మెంబర్స్ డాక్టర్ కొండలరావు డాక్టర్ టి అరుణ కుమారి డి రమేష్ విజయప్రసాద్ డాక్టర్ శెట్టి స్వరూప రాణి కోటగిరి రాంబాబు



పొట్ల పువ్వు శ్రీనివాసరావు విమల దీపిక మాధవి కరీమా కావ్య పర్వీన్ హారిక లీల సౌమ్య బాబ్జి రమేష్ ధర్మారావు శ్రీను భాను పవన్ మరియు విద్యార్థిని విద్యార్థులు ఎంత ఉత్సాహంగా పాల్గొన్నారు.

# 14 టైర్స్ టిప్పర్ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**- అధ్యక్షులు గా ప్రమాణ స్వీకారం చేసిన దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ ఫిబ్రవరి 20 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం జై సింగరేణి 14 టైర్స్ టిప్పర్ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గా ప్రమాణ స్వీకారం చేసిన దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డికమిటీని సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్ ఎమ్మెల్యే పాయం కు కాంగ్రెస్ పార్టీ కి కృతజ్ఞతలు తెలిపి సక్రమంగా బాధ్యత నర్వహిస్తా అన్న ఈశ్వర్ రెడ్డి జై సింగరేణి 14 టైర్స్ టిప్పర్ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ నెంబర్ 180/2021 కార్యాలయంలో 64 మంది సభ్యులు ఉండగా జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేసి 41మంది మెజారిటీ సభ్యులతో ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నుకోని ప్రమాణస్వీకారం జరిగినది కమిటీలో అధ్యక్షులుగా దుగ్గెంపూడి ఈశ్వర్ రెడ్డి, కార్యదర్శిగా తట్టవర్తి నాగభూషణం, కోశాధికారిగా తేపర్ల శాంతకుమార్, ఉపాధ్యక్షులుగా పితాని రామ సత్యనారాయణ, సహాయ కార్యదర్శిగా చిమ్మల రమేష్,



ఆర్గనైజేషన్ కార్యదర్శిగా షేక్ అబ్దుల్ అఖిల్ మరియు కమిటీ నెంబర్లుగా వంక మల్లేష్ చప్పిడి వెంకటరమణ బొడ్డు నరేష్ 41 మంది సభ్యులు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది ఓనర్స్ సమక్షంలో బాధ్యతలు స్వీకరించి స్వీట్ తినిపించు కొని బాణా సంచా కాల్చి సంబరాలు జరుపుకోవడం జరిగింది ఎన్నిక విషయం తెలుసుకుని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు



పీరినాకి నవీన్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు సూరపారెడ్డి తరుణ్ రెడ్డి,టౌన్ అధ్యక్షులు శివ,సీనియర్ నాయకులు పొలామూరి రాజు, సుబ్బారెడీ, జీవరత్నం, తుపూడి శ్రీను, గాండ్ల సురేష్, సాదిని సీతయ్య, బొగ్గుమూతా రాంబాబు, సాంబ, చైతన్య వెంకట్రావు గౌడ్,లు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియ జేసీ అసోసియేషన్ కి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటది అని తెలియజేశారు